

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 365 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఏప్రిల్, 13, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు షాక్..



### కీలక ఆస్తుల్ని స్వాధీనం చేసుకుంటున్న ఈడీ..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 12:**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు చేసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. వీరిద్దరికి సంబంధించిన ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడం ప్రారంభించింది. ఏప్రిల్ 11న, ఈడీఢిల్లీ, ముంబై, లక్నోలోని ప్రాపర్టీ రిజిస్ట్రార్లకు ఈడీ నోటీసులు జారీ చ్నేసింది. ఏజేఎల్, దాని యాజమాన్య కంపెనీ యంగ్ ఇండియా కంపెనీపై మనీ లాండరింగ్ కేసు ఇది. నేషనల్ హెరాల్డ్ కేసుగా ప్రచారంలో ఉంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు పబ్లిషర్స్‌గా ఏజేఎల్ ఉండగా, యంగ్ ఇండియాలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున మెజారిటీ షేర్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడిన రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో యంగ్ ఇండియన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను ఈడీ విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.అసోసియేట్ జర్నల్ లిమిటెడ్‌కి చెందిన ఈ ఆస్తుల్ని రాహుల్, సోనియా గాంధీ యాజమాన్యంలోని యంగ్ ఇండియన్ కంపెనీ ద్వారా కొనుగోలు చేయబడ్డాయి.

# వనజీవి రామయ్య మార్గం...

## భావి తరాలకు స్ఫూర్తి : రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్,12,తెలంగాణ పత్రిక:** పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ.. సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన రామయ్య లక్ష్యం మహోన్నతమైందన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని ఉద్యమనేత కేసీఆర్ కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని అన్నారు.

పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరు గాంచిన దరిపల్లి రామయ్య గారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి పద్మశ్రీ రామయ్య పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య ఆత్మకు నివాళివారు సూచించిన మార్గం నేటి యువ తకు ఆదర్శం. వారి మరణం సమాజానికి తీరని లోటు అంటూ వనజీవి



కుటుంబ సభ్యులకు రేవంత్ తన తీవ్ర సంతాపం తెలియజేసారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రితుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతి పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు.

# పద్మ శ్రీ వనజీవి రామయ్య కన్నుమూత





**హైదరాబాద్,ఏప్రిల్ 12:** ఖమ్మం జిల్లాలో విషాదం నెలకొంది వన జీవి రామయ్య(75) శుక్రవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడి చారు. శుక్రవారం రాత్రి నిద్ర కు రామయ్య ఉపక్రమిం చాడు. శనివారం తెల్లవారు జామున కుటుంబ సభ్యులు నిద్ర లేపడంతో లేవకపోవడంతో గమని ంచిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అప్పటికే రామయ్య మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. చెట్లను పెంచండి అంటూ చిన్న తనం నుంచే ప్రచారం చేస్తూ చెట్లు నాటుతూ సేవ చేసిన దరిపల్లి రామయ్య అలియాస్ వనజీవి రామయ్యకు తన కష్టానికి గుర్తింపుగా 2017 లో ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించింది.

## రామయ్య లక్ష్యం మహోన్నతం : కేసీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్,12,తెలంగాణ పత్రిక:** పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు.

# గవర్నర్లు రాష్ట్రపతికి పంపే బిల్లులకు గడువు: సుప్రీం



గవర్నర్లు రాష్ట్రపతికి పంపే బిల్లుల ఆమోదంలో గత కొంతకాలంగా జాప్యం జరుగుతున్నదనే ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా తమిళనాడులో ప్రభుత్వం, గవర్నర్ల మధ్య నెలకొన్న పలు వివాదాల కారణంగా సుప్రీ కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన కోర్టు తాజాగా కీలక తీర్పును ఇచ్చింది. గవర్నర్లు రాష్ట్రపతికి పంపే బిల్లులను 3 నెలల్లోగా ఆమోదం తెలపాలని కోర్టు గడువు విదించింది. ఒకవేళ ఈ సమయం దాటితే, ఆలస్యానికి సముచిత కారణాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని చెప్పింది. రాష్ట్రపతి అసెంట్‌ను నిరాకరించినా లేదా బిల్లును అనవసరంగా ఆలస్యం చేసినా, రాష్ట్ర ప్రభుత్వం దీనిని కోర్టులో సవాలు చేయవచ్చని తెలిపింది రాష్ట్రపతికి పంపితే,రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు సలహా తీసుకోవాలని సూచించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 201 ప్రకారం, గవర్నర్ ఒక బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపితే, రాష్ట్రపతి దానికి అసెంట్ ఇవ్వవచ్చు, నిరాకరించవచ్చు. అయితే ఈ ప్రక్రియకు రాజ్యాంగంలో నిర్దిష్ట సమయ పరిమితి లేదు. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు, సుప్రీంకోర్టు మూడు నెలల గడువు నిర్దేశించడం ఒక చారిత్రక నిర్ణయంగా పరిగణించబడుతుంది.

# అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే బీఆర్ఎస్ కుట్ర..

## కంచ గచ్చిబౌలి వివాదంపై శ్రీధర్ బాబు క్లారిటీ

**హైదరాబాద్,ఏప్రిల్,12,తెలంగాణ పత్రిక:** అభివృద్ధిని అడ్డుకోవాలన్నదే ప్రతిపక్షాల కుట్ర అని,సుప్రీకోర్టు చెప్పినప్పటికీ దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబువ్యా ఖ్యానించారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై గాంధీభవన్‌లో మీడియా స మావేశంలో మాట్లాడిన ఆయన.. విపక్షా లపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ.. రాజధాని లో ఉంటున్న అందరికీ నాణ్యమైన జీవనం అందిం చాలని, మూసీ పరివాహాక ప్రాంతంలో ఉంటున్న వారికి స్వచ్ఛమైనా గాలి, వాతా వరణం ఇవ్వాలని భావించామని అన్నారు. నగరంలో నాణ్యమైన జీవనంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని నిర్ణయించామని తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ లో జనసాంద్రత విపరీతంగా పెరిగడంతో ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయిం చామని చెప్పారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రాజాసింగ్.. క్లారిటీ ఇచ్చిన బండి సంజయ్



**హైదరాబాద్,ఏప్రిల్,12,తెలంగాణ పత్రిక:** అసంతృప్తిలో ఉన్న బీజేపీఎమ్మెల్యే రాజాసింగ్‌ను బండి సంజయ్బుజ్జగించారు.
అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇక నుంచి రాజాసి ంగ్ పార్టీ లైన్‌లో ఉంటారని అన్నారు. హైదరా బాద్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొంటారని బండి సంజయ్ ప్రకటించారు. ఈ ఎన్నికలను బీజేపీ శ్రేణులంతా ప్రతిష్టా త్మకంగా తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్ఒకవైపు ఉంటే.. బీజేపీ ఒక్కటే ఒకవైపు ఉందని అన్నారు.



## చైనాలో గాలుల బీభత్సం..

చైనాను భీకర గాలులుఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బలమైన గాలుల కారణంగా ఇసుక ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. ఫలితంగా ఇసుక తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. రాజధాని బీజింగ్‌లో చెట్లు నేలకొరిగాయి. ఆ చెట్లు వాహనాలపై పడటంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా బీజింగ్‌లోని రెండు అంతర్జాతీయ విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించే దాదాపు 693 విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దుచేసింది.

## ఏప్రిల్ 14 నుంచి తెలంగాణ

# భూ భారతి..!!

- దశల వారీగా అమలు చేయనున్న ప్రభుత్వం
- ఆరు మాడ్యుల్స్తో సులభంగా ఉండేలా కొత్త వెబ్ సైట్
- చాట్బాట్తో పాటు ప్రత్యేక యాప్ ఏర్పాటుకు కసరత్తు



12లో..

## కొండగట్టు అంజన్న సేవలో ఎమ్మెల్యే సత్యం...

### కోనేరు పర్యవేక్షణ...





**మల్యాల, ఏప్రిల్ 12 తెలంగాణ పత్రిక:** ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్నహనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శనివారం పర్యవేక్షించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కోనేరును పర్యవేక్షించి ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు.కోనేరు నీటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐతిరుపతి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,ముత్యం శంకర్, ఎప్ప శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణచారి, సంత ప్రకాష్ రెడ్డి, శనిగరపు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరి క్షేత్రపాలకుడైన కార్యసిద్ధి

# హనుమంతుడికి నవ కళాశ మహా క్షీరాభిషేకం

**- 27 అడుగుల హనుమంతుడికి 1 లక్ష తమలపాకుల అర్చన - సీతా లక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రుడికి హనుమంత వాహన సేవ - శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవ సేవ - కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12 యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయ మానం గా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. స్వర్ణగిరి క్షేత్రం హనుమాన్ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు క్షేత్ర పాలకుడైన కార్యసిద్ధి హనుమాన్ సన్నిధి యందు విశేష నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం 27 అడుగుల కార్యసిద్ధి హనుమంతు మూల విరాట్ మూర్తికి మహా క్షీరాభిషేకం లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. అనంతరం మన్యుసూక్త హోమం నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రులవారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు,మానేపల్లి మురళీకృష్ణ,మానేపల్లి గోపి కృష్ణ దంపతులు కుటుంబం సమేతంగా పాల్గొన్నారు. జై శ్రీ రామ్ నినాదలతో స్వర్ణగిరి క్షేత్రం మార్మోగిపోయింది. అనంతరం స్వామివారిని మాడవీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. శనివారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## రిజర్వేషన్లు ఎత్తి వేయాలనే

# ఆలోచనలో బీజేపీ...

**- నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ**



నంగునూరు, ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక)బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను ఎత్తివేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ విమర్శించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా నంగునూరు మండలము అక్కెనపల్లి, కొండంరాజపల్లి గ్రామాలలో శనివారం పాదయాత్ర నిర్వ హించారు. కార్యక్రమానికి ఆయా గ్రామాలలో హాజరైన పూజల హరికృష్ణ అంబేద్కర్, మహాత్మా గాంధీ, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కొత్త పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తక్కువ చేస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మాట్లాడక పోవడం దారుణం అన్నారు. టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిందన్నారు. బీసీలను కించపరిచే విధంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు బిఆరెస్ పార్టీకి బీసీని అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, నాయకులు రాజబహుదూర్ రెడ్డి, తప్పెట శంకర్, ఎం డి ఇమ్రాన్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, ముస్త్యాల యాదగిరి, తిప్పని రాజేశ్వర్, గడ్డం కరుణాకర్ రెడ్డి, రంగు అశోక్, చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్ కుమార్, గోనెపల్లి శివ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, పిడిశెట్టి అనిల్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్, పంగ శేఖర్ రెడ్డి, బంగారు నర్సింలు, ఇస్కిల్ల అనిల్, సాగర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, తుపాకుల శ్రీనివాస్, భాను, పిల్లి నర్సింలు, రవీందర్ రెడ్డి, చింతల నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా ప్రారంభమైన ఐ ఎఫ్ టి యు

# తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12యాదాద్రి భువనగిరి జిల్లా నియోజక వర్గ కేంద్రం ఆలేరు గౌడ సంఘం కళ్యాణ మండపం లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయినవి. రాజకీయ తరగతుల ప్రారంభానికి ముందు పోరాట జండా అయినట్టి ఇఫ్టూ జెండాను ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీఫ్ ఆవిష్కరించారు. అనంతరం కార్మికోద్యంలో పోరాడి అసువులు బాసిన కార్మిక అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీఫ్ మాట్లాడుతూ లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాల అమలు లో భాగంగానే నేడు దేశంలో కార్మిక వర్గం అనేక దుష్ఫలితాలను అనుభవిస్తున్నారని అన్నారు. 1991 కి ముందే దేశంలో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలను కార్మిక వర్గంలోకి తెచ్చారని, ఆ విధానాలను సంపూర్ణంగా అమలు చేయడం కోసం పీ వీ నరసింహారావు వాటిని శరవేగంగా అమలు చేశాడని,నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల వెలుగులోనే కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చిన బీ జే పీ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,అనేక హక్కులను,స్వేచ్ఛను హరించి వేయడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా ముందుకు తెచ్చి,దేశ కార్మిక వర్గాన్ని చట్ట బద్ధంగా దోచుకోవడానికి యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని విమర్శించారు. దేశంలో శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థను కొనసాగిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ,పని భారానికి,గొడ్డు చాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్మికులు,కష్ట జీవులు,రైతులు, కూలీలు మొత్తం శ్రామిక ప్రజలు మోడీ కేంద్ర బీ జే పీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ వ్యతిరేకత ను బలహీనపర్చడానికి,ప్రజల ఆలోచనను,చైతన్యాన్ని తప్పుదోవ పట్టించడానికి దేవుళ్లు,మతం అనే రాజకీయ ప్రాతిపదికన పాలనను కొనసాగిస్తూ లౌకిక ప్రజాతంత్ర,సామ్యవాద సూత్రాలకు విరుద్ధంగా ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని ఈ విధానాలను వ్యతిరేకిస్తూ బలమైన ప్రజా, కార్మికోద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపు నిచ్చారు. ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ లు మాట్లాడుతూ,దేశ వ్యాపితంగా ఐ ఎఫ్ టి యు అన్ని రంగాలలో అనేక సమస్యలతో బాధపడే సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలుస్తూ,వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కార్మికుని ఉనికే ప్రమాదకరంగా,భవిషత్ ను చీకటి చేసే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,నిర్ద్వందంగా తిరస్కరిస్తూ ఐక్య కార్మిక వర్గ పోరాటాలను నిర్మించుటకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం,గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తొక్కి పెట్టిన 73 షెడ్యూల్డ్ రంగాల క్రమ బద్ధీకరణ చేయడం,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీ ఓ లను విడుదల చేయడం లో విఫలం చెందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం,హెచ్. సీ.యు భూములు నాలుగు వందల ఎకరాల భూములను అక్రమంగా ఆక్రమిస్తుందని,మా భూములు మాకే దక్కాలని చాలా గట్టిగా,బలం గా,చైతన్యంగా పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులను,ప్రజాస్వామిక వాదులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ ప్రజా సంపదను కార్పొరేట్ లకు అమ్మడానికి,కోట్ల రూపాయల కూడేసుకోవడానికి చూస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో్ ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, అరుణక్క,అనురాధ, బి.భూమయ్య, సీతారామయ్య,రాష్ట్ర కార్యదర్శులు గంట నాగయ్య,శ్రీధర్,సూర్య శివాజి,గీత,హరిత,మనక్క,భారతి ,సీత,దాసు, బ్రహ్మానందం,శివకుమార్, నరేష్,దయాకర్,సైదులు,టి శ్రీనివాస్, గౌని నాగేశ్వరరావు, సంజీవ, మంగళా,మల్లికార్జునరావు,ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు ఎం. బిక్షపతి,ఐ ఎఫ్ టి యు యాదా ద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,ప్రజా సంఘాల నాయకులు కళ్లెపు అడవయ్య,ఇక్కిరి సహదేవ్,బేజాడి కుమార్, రాజయ్య, బూష శ్రీశైలం, ఉరడి రామచంద్రు,మైసయ్య, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలలో ముందుకు సాగుదాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక) అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలలో ముందుకు సాగుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్లో సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు మాకినేని బసవపు పున్నయ్య భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి లవర్ధంతి మరియు ప్రజా కళాకారుడు సఫ్దర్ హస్మి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి మచ్చ వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్సిజాన్ని భారతదేశ ప్రజలకు పరిస్థితులకు అన్వయించి ముందుకు తీసుకెళ్లడంలో ఎంబి కీలక పాత్ర పోషించాడని కమ్యూనిస్టు ఉద్యమం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు రాజీలేని సైద్ధాంతిక పోరాటం ఎంబి నడిపాడని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమానికి దశ దిశ చూపించిన మార్గదర్శి అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గానికి మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఏజెన్సీ సుందరయ్యారా కుంజ బొజ్జి ప్రజల మన్ననలు పొందాడని అన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గొప్ప పరిపాలన దక్షుడుగా కుంజా భోజి పని చేశారని అన్నారు. శత్రువుల దాడులను సైతం ఎదుర్కొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడంలో తన ప్రాణాలను ఫణంగా పెట్టాడని ఆయన కొనియాడారు. తుదిశ్వాస విడిచే వరకు ఎర్రజెండా బాటలోనే సాదాసీదా జీవితాన్ని గడిపి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తన కళల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ మతోన్మాద భూస్వామి గుండాల దాడిలో మరణించిన వీరుడు సఫ్దర్ హస్మి అని కొనియాడారు. హాల్లా బోల్ నాటిక ద్వారా భూస్వాములు మతోన్మాదులకు వ్యతిరేకంగా ప్రజలు గట్టిగా నిలదించండి అని పిలుపునిచ్చి తన ప్రాణాలను సైతం కోల్పోయిన సఫ్దర్ హస్మి నేటి ప్రజలకు తిరుగుబాటు నేర్పించిన గొప్ప విప్లవకారుడని కొనియాడారు. అమరవీరులు ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారని అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న నందిపాటి రమేష్ నాయకులు బాలకృష్ణ రాములు సంధ్య రామకృష్ణ సలీం వేణు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ సంక్షేమ సంఘం

# ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడా పోటీలు

**- పాల్గొన్న వంటేరు ప్రతాప రెడ్డి**



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 12,(తెలంగాణ పత్రిక): మహనీయుల జయంతోత్సవాల సందర్భంగా ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో శనివారం అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ చాంపియన్షిప్ ట్రోఫీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో సిద్దిపేట జిల్లా స్థాయి 26మండలాలు నుండి క్లబ్ టీంలు, మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో పది జిల్లాల నుండి ఆహ్వానిత కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా, పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం, కలుగుతుందని, యువత క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ కుమార్, గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్, సంక్షేమ సంఘం అద్యక్షులు ఆకారం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సుంచు యాదగిరి, ఆర్ అండ్ఆర్ కాలనీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గూడూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య ప్రకృతిలో లీనమయ్యారు

**- వనజీవి (దరిపల్లి )రామయ్య (87) ఆత్మకు శాంతి చేకూరాలని.- పకృతి ఆశ్రమ. కోఆర్డినేటర్. జి, సుగుణ రావు**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. పకృతి ఆశ్రమంలో. ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతు. ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన. ఆయన స్ఫూర్తి ఆయన అడుగుజాడల్లో నడవాలని. వనజీవి రామయ్య ధన్యజీవి అని ఆయన ఆగిపోయాయపడ్డారు. జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకం. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం వనజీవి కృషి అభినందనీయం. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రకృతి యోధున్ని కోల్పోయింది. ప్రపంచ పర్యావరణం కోసం రామయ్య గారి త్యాగం అనన్య సామాన్యం. హరితహారాన్ని ప్రజల్లోకి తీసు తీసుకెళ్లేందుకు వారు అనుసరించిన విధానం చాలా గొప్పది. ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పారు. కోటి మొక్కల ప్రధాత ఇకలేరు. రామయ్య గారు ప్రకృతికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గాను కేంద్రం పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించింది. రామయ్య మరణం పర్యావరణానికి తీరని లోటు. ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయాం. ఆయన ఆశయాలను పనికిపుచ్చుకుందాం. చెట్లని ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి రామయ్యగారు. పచ్చదనాన్ని భావి తరాలకు వ్యాప్తి చేసిన వ్యక్తి రామయ్యగారు. వనజీవి లేని లోటు ధరిత్రికి తీరని లోటు. కొత్తగూడెంలో 2021, 2022లో మేము నిర్వహించిన ఔషధ మొక్కల ప్రదర్శనకు, ఆరోగ్య మహాసభలకు, మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చి వారి విలువైన సందేశాన్ని అందించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము. రామయ్య కుటుంబ సభ్యులందరికీ, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము,ప్రకృతి ఆశ్రమం.

# సంపాదకీయం

## భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరిచిన 'సుప్రీం'

నిజానికి భారత అత్యున్నత న్యాయస్థానం భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరవడంపై సర్వత్రా హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఒక్కసారిగా భారతీయ పౌర సమాజం ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలకమైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణచివేస్తామనడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్స్టాలో, ఎక్స్‌లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసు పెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్లా, పౌరుల హక్కుల పట్లా వీసమెత్తు గౌరవం లేని అనైతిక పాలకులు ఇష్టారాజ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టడం ఈమధ్య బాగా ముదిరింది. నిజానికి గుజరాత్ పోలీసులకు అభ్యంతరకరంగా కనిపించిన ఈ కవితలో దేశ ద్రోహానికి సంబంధించిన అంశాలు ఏమీ లేవు. అది ఒక విశ్వజనీనమైన భావనే. ఆ కవితను ఒకసారి మనం చూస్తే 'ఓ రక్త పిపాసులారా వినండి%ౌ%' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటి వారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటాం అంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది. నిజానికి భావ ప్రకటన స్వేచ్ఛ మీద భారత రాజ్యాంగం ఏమంటుందో చూద్దాం. అధికరణం 19:భావ ప్రకటనా స్వేచ్ఛ మొదలైనవి:1) పౌరులందరూ ఈ క్రింద ఉదహరింపబడిన హక్కులను కలిగి ఉంటారు: ఎ)భావ ప్రకటనా స్వేచ్ఛ, బి) ఆయుధములు లేకుండా శాంతియుతముగా సమావేశము జరుపుకొను స్వేచ్ఛ, సి) అసోసియేషన్లు లేక యూనియన్లు లేక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొను హక్కు (97వ రాజ్యాంగ సవరణద్వారా 'సహకార సంఘాలు' అనే పదం చేర్చబడింది. 13-2-2012), డి) భారతదేశమంతా స్వేచ్ఛగా సంచరించే హక్కు, ఇ) భారత భూభాగంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు, ఎఫ్) (ఆస్తి హక్కుకు సంబంధించిన ఈ క్లాజు 1978లో, 44వ రాజ్యాంగ సవరణ సందర్భంగా తొలగించబడినది), జి) ఏవిధమైన వృత్తినైనా, వ్యాపారాన్ని అయినా చేసుకునే హక్కు. 2) క్లాజు (1)లోని సబ్ క్లాజు (ఎ)లో ఏమి చెప్పబడినప్పటికి, భారతదేశ సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ దృష్ట్యాగాని లేక దేశ భద్రత దష్ట్యాగాని లేక విదేశాలతో సంబంధాల దృష్ట్యాగాని లేక శాంతి భద్రతలు, నైతిక విలువలు, సభ్యత, కోర్టు ధిక్కారం, పరువు నష్టం, నేరములు చేయుటకు ప్రోత్సహించుట మొదలైన వాటిని నియంత్రించే లక్ష్యంతోగాని, క్లాజు (ఎ)లో ఉదహరింపబడింది. భావ ప్రకటన స్వేచ్ఛ చట్టాన్ని ఫ్రెంచ్ రెవల్యూషన్ స్ఫూర్తితో అంబేద్కర్ తీసుకొచ్చారు. ఆయన తన జీవితం మొత్తం భావ ప్రకటన స్వేచ్ఛ కోసమే పోరాడారు. కార్ల్‌మార్క్స్, బెట్రాండ్ రసెల్ వంటి మేధావులంతా భావప్రకటన స్వేచ్ఛ కోసం పోరాడినవారే. నిజానికి భారత రాజ్యాంగం శాంతియుతంగా సభలు, సమావేశాలు పెట్టుకునే హక్కును కూడా ప్రభుత్వాలు నిరోధించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కవిత్వం, ఉపన్యాసం, రచన, విశ్లేషణ, జీవించే హక్కు ఇవన్నీ ప్రపంచ జీవన వ్యవస్థల విస్తృతికి ఉపకరిస్తాయి. భావ ప్రకటన స్వేచ్ఛతో అధికరణం (29) సాంస్కృతిక విద్యా హక్కులు కూడా ముడిపడి ఉన్నాయి. ఇటీవల సాంస్కృతిక విప్లవానికి అవరోధం కలిగించే అనేక పోకడలు దేశంలో కన్పిస్తున్నాయి. మొత్తం లౌకికవాదం ప్రజాస్వామ్యవాదం, సామ్యవాదం, భావప్రకటన స్వేచ్ఛ మీద ఆధారపడి ఉన్నాయి. మొత్తం భారత రాజ్యాంగమే భావ ప్రకటన స్వేచ్ఛ మీద ఆధారపడి ఉంది. దేశంలో భారత రాజ్యాంగం ప్రతిఫలించాలంటే భావ ప్రకటన స్వేచ్ఛ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అది ఒక విశ్వజనీనమైన భావనే. ఆ కవితను ఒకసారి మనం చూస్తే 'ఓ రక్త పిపాసులారా వినండి%ౌ%' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటి వారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటాం అంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది. నిజానికి భావ ప్రకటన స్వేచ్ఛ మీద భారత రాజ్యాంగం ఏమంటుందో చూద్దాం. అధికరణం 19:భావ ప్రకటనా స్వేచ్ఛ మొదలైనవి:1) పౌరులందరూ ఈ క్రింద ఉదహరింపబడిన హక్కులను కలిగి ఉంటారు: ఎ)భావ ప్రకటనా స్వేచ్ఛ, బి) ఆయుధములు లేకుండా శాంతియుతముగా సమావేశము జరుపుకొను స్వేచ్ఛ, సి) అసోసియేషన్లు లేక యూనియన్లు లేక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొను హక్కు (97వ రాజ్యాంగ సవరణద్వారా 'సహకార సంఘాలు' అనే పదం చేర్చబడింది. 13-2-2012), డి) భారతదేశమంతా స్వేచ్ఛగా సంచరించే హక్కు, ఇ) భారత భూభాగంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు, ఎఫ్) (ఆస్తి హక్కుకు సంబంధించిన ఈ క్లాజు 1978లో, 44వ రాజ్యాంగ సవరణ సందర్భంగా తొలగించబడినది), జి) ఏవిధమైన వృత్తినైనా, వ్యాపారాన్ని అయినా చేసుకునే హక్కు. 2) క్లాజు (1)లోని సబ్ క్లాజు (ఎ)లో ఏమి చెప్పబడినప్పటికి, భారతదేశ సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ దృష్ట్యాగాని లేక దేశ భద్రత దష్ట్యాగాని లేక విదేశాలతో సంబంధాల దృష్ట్యాగాని లేక శాంతి భద్రతలు, నైతిక విలువలు, సభ్యత, కోర్టు ధిక్కారం, పరువు నష్టం, నేరములు చేయుటకు ప్రోత్సహించుట మొదలైన వాటిని నియంత్రించే లక్ష్యంతోగాని, క్లాజు (ఎ)లో ఉదహరింపబడింది. భావ ప్రకటన స్వేచ్ఛ చట్టాన్ని ఫ్రెంచ్ రెవల్యూషన్ స్ఫూర్తితో అంబేద్కర్ తీసుకొచ్చారు. ఆంధ్ర సాహిత్యంలో వేమన, జాషువా, శ్రీశ్రీ, చెరబండరాజు, దళిత కవులు, స్త్రీవాద కవులు, హేతువాద కవులే కాకఈనాడు ఆధునిక యుగంలో సైతం భావ ప్రకటన స్వేచ్ఛతోనే కవులు తమ రచనలు చేస్తున్నారు. ఈ తీర్పు వీరందరికి కూడ ఉత్సాహశక్తిగా నిలుస్తుంది. అయితే అంబేద్కర్, మార్క్స్ చెప్పినట్టు భావ ప్రకటన స్వేచ్ఛ కోసం దేశంలోను, ప్రపంచంలోను నిరంతరం పోరాటం జరగాల్సిందే. ఆ పోరాటంలో అందరం భాగస్వాములం అవుదాం.

# వడగళ్ల బాధితులకు నెల రోజుల్లోగా నష్టపరిహారం ఇవ్వాలి ...

### - పొల్లు పండిస్తున్నారని రైతులను కించపరచడం మంత్రులకు తగదు
### - రాళ్ళవానతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎంపీ రఘునందన్ రావు



నంగునూరు, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక):వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు నెల రోజుల్లోగా నష్టపరిహారాన్ని అందివ్వాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముంద్రాయి, వెంకటాపూర్, నర్మెట, మైసంపల్లి, పాలమాకుల గ్రామాలలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ధైర్యం చెప్పారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఆయా గ్రామాలలో జరిగిన పంట నష్టంపై ఆరా తీశారు. వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి నష్టపోయిన ప్రతి రైతు విస్తీర్ణాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. నష్ట పరిహారం అందించేందుకు తయారు చేసే జాబితాలో కౌలు రైతులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ వడగళ్ల వల్ల పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని తెలిపారు. రాళ్ల వాన కురవడం వల్ల వరి గొలుసుల నుంచి వడ్లు పూర్తిగా రాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను సాగు చేసింది రైతులా, కౌలు రైతులా అనేది గుర్తించాలని సూచించారు. ఉద్యానవన పంటలైన మామిడి, కూరగాయలు, దోస, కీర దోస పంటకు కూడా తీవ్ర నష్టం కలిగిందన్నారు. వీటికి జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కష్టమన్నారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాకపోతే దోస, కీర దోస తోటల్లో ఎకరానికి ఒక పంటకు రూ.రెండు లక్షల ఆదాయం వస్తుందని రైతులు తెలిపారని చెప్పారు. అరుగారం కష్టపడి పెంచిన దోస తోటలు రాళ్ళవానతో పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. దోస, కీర దోస, కూరగాయల తోటల్లో రాళ్ల వాన వల్ల పాదులను నిలిపే పరిస్థితి కూడా లేకుండా ధ్వంసం అయిందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని పంట నష్టాన్ని అంచనా వేసి నెల రోజుల్లోగా రైతులకు, కౌలు రైతులకు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కాలం కష్టపడి కాపాడుకున్న పంటలు చేతికొచ్చే సమయంలో రాళ్ల వానతో పాడయ్యాయని తెలిపారు.

– పొల్లు మాటలతో రైతులను గోస పెట్టుడే ఇందిరమ్మ రాజ్యమా

రాష్ట్రంలో రైతుల కోసం చాలా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మోచేతికి బెల్లం పెట్టి నట్లుగా వ్యవహరిస్తోందని వాపోయారు. రైతులకు సహాయం చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొండి పంచాయితీ పెడుతోందని విమర్శించారు. అధికారంలోకి రాకముందు అప్పుడున్న ప్రభుత్వం కంటే ఎక్కువగా రైతుల కోసం పథకాలు ప్రవేశపెడతామని, రూ.రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని ఘనంగా ప్రకటించారని చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో కేవలం 35 నుంచి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఈ విషయమై రాష్ట్రంలోని ఏ గ్రామానికి అయినా లేదా చౌరస్తాకైనా వెళ్లి రుణమాఫీ విషయాన్ని రైతులను అడిగి తెలుసుకుందామని అంటే ఒక్క కాంగ్రెస్ నేత కూడా స్పందించ లేదన్నారు. శుక్రవారం ఇద్దరు రాష్ట్ర మంత్రులు వచ్చి పంటలను పరిశీలించారని, వారు రైతుల కోసం వచ్చారా పామాయిల్ కంపెనీ కోసం వచ్చారా వారికే తెలియాలని అన్నారు. ఇద్దరు మంత్రులలో ఓ మంత్రి వరి చేను పరిశీలించి తాలు పండిస్తున్నావని అడ గడం దారుణం అన్నారు. భారీ రాళ్ల వర్షం పడిన తర్వాత వడ్లు పూర్తిగా రాలి వరి కర్రలకు పొల్లు మాత్రమే మిగులుతుందనే విషయం కూడా మంత్రికి తెలియకపోవడం బాధాకరమన్నారు. రాళ్ళవానకు గట్టి గింజలు రాలి పొల్లు మిగులుతుందనే కనీస అవగాహన లేకుండా రైతులను అవమానపరిచేటట్టు మాట్లాడడం మంత్రికి తగదన్నారు. నష్టపరిహారం ఇవ్వు సారూ అంటే వారిని చూస్తే అంతా పొల్లే కనిపిస్తోంది, ఓట్లు లేవంటూ అధికారులను తప్పుదారి పట్టించవద్దని మంత్రికి సూచించారు. పొల్లు ముచ్చట చెప్పడానికి మంత్రులు ఎందుకు కాంగ్రెస్ పాలన ఎందుకని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను గోసపెట్టడం అవమానించడమేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, వాసరి యాదమల్లు, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, బొల్లు సందీప్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ

# సభను విజయవంతం చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి- చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చలో వరంగల్ పోస్టర్ ను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రజతోత్సవ సభలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రతి ఒక్కరు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్,



మాజీ కౌన్సిలర్లు అభిషేక్ షత్కార్, విట్టల్, మాజి ఎంపీటీసీ ముజామిల్, మాజీ కౌన్సిలర్లు లాయక్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజు నాయకులు మచ్చేందర్, అబ్బ పటేల్, ప్రసాద్, శేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులను సన్మానించిన- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్-మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఫత్ మజీద్ లో జరిగిన హజ్ తర్బేతి శిబిరంలో ముస్లిం సహోదరులు దైవంగా ఆరాధించే పవిత్ర స్థలం హాజ్ కి వెళ్తున్న సహోదరులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ మాజీ మంత్రి డాక్టర్ ఎ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజలకు భగవంతుడు చల్లగా నూరేళ్ళు సుఖ శాంతులతో ఉంచాలని ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించండి అని కోరడం జరిగింది వెళ్తున్నా వారికి శాలువాలతో సన్మానించి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మొగుడంపల్లి అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తస్వీర్ మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ షాకిర్ మాజీ



ఎంపీటీసీ అశోక్ కాంగ్రెస్ నాయకులు జె జె జవీద్ మొయిజ్ ఇనాయత్ ఆయుబ్ తథిదురులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ

# జయప్రదం చేద్దాం ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 12( తెలంగాణ పత్రిక )ఈనెల 27 న ఎల్కతుర్తి లో జరిగే సభను కలిసి కట్టుగా విజయవంతంచేయడంలో కోహిర్ మండల పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు గారు అన్నారుమంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఈరోజు మండలంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని అన్నారు 10 లక్షల మంది తో జరిగే సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు రజతోత్సవ సభ రాష్ట్రంలో గులాబీ పండగ వలె జరుపుకుంటున్నామని ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు కోహిర్ మండలం నుండి పెద్ద ఎత్తున కదలిరావాలని ఎమ్మెల్యే మాణిక్ రావు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి కొహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి



జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు మొహిద్దీన్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ సీనియర్ నాయకులు కలీం కొహిర్ పట్టణ అధ్యక్షులు ఇఫ్తేకార్ యువ నాయకులు మిథున్ రాజ్ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్ మాజి సర్పంచ్ లు నర్సింలు మొలయ్య,రమేష్ మాజి ఎంపీటీసీ లు సంపత్ విఠల్ రెడ్డి నాయకులు నర్సింహా రెడ్డి మాజి విజిలెన్స్ కమిషన్ మెంబర్ రామకృష్ణ బంటు గ్రామ పార్టీ అధ్యక్షులు %థ% కార్యవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,

పెనుబల్లి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని బయన్న గూడెం గ్రామంలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రంలో ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు బట్టి. తుమ్మల. పొంగులేటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి. బయన్నగూడెం. కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు. కాంగ్రెస్ యూత్ నాయకులు. రైతు సోదరులు. తదితరులు పాల్గొన్నారు.



## 12వ రోజుకు చేరిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర



చిన్న కోడూర్, ఏప్రిల్, 12,( తెలంగాణ పత్రిక): టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు చిన్న కోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు చంద్లపూర్, రామంచ గ్రామాలలో 12వ రోజు పాదయాత్ర పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యంతో పేదల ఆకలి తీరును - దేవస్థాన చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్12(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీని కార్యక్రమ%శీ%లో భాగంగా శనివారం కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మల్లయ్యపల్లి వార్డులో చెరుకూరి భూపతి నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయో ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నబియ్యంతో పేద ప్రజల ఆకలి తీరుస్తుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు చిలువేరి రాంరెడ్డి, తాడేం వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 12,(తెలంగాణ పత్రిక ):శ్రీ సీతారామ ఉమా మహేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల ల సందర్భంగా శనివారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్చి వంటేరు ప్రతాప్ రెడ్డి కి శ్రీ సీతారామ ఉమామహేశ్వర భక్త బృందం వారు ఆహ్వాన పత్రికను అందజేశారు. రాజశేఖర శర్మ, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు తలకొక్కుల దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, నర్సింగరావు, అత్తెల్లి శ్రీనివాస్, మల్లేశం, మామిడి శ్రీధర్, సుంకరి బాల్ కుమార్, జంగం రమేష్ గౌడ్, ఎన్సి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



# కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తా

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి- రేవూరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఈ.ఓ నాగేశ్వర్ రావు,ఆలయ అర్చకులు- కొమ్మాల జాతర విజయవంతం...అధికారులను అభినందించిన ఎమ్మెల్యే.- అన్నదాతలుగా విరాటి స్వర్ణ రవీందర్ రెడ్డి**





వరంగల్ జిల్లా ఎప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హామీ ఇచ్చారు.గత నెల నుండి ఏప్రిల్ మొదటివారం వరకు కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు,జాతర నిర్వహణ విజయవంతంగా ముగిసింది.అలాగే దేవాలయం ప్రాంగణం వద్ద ప్రతీ శనివారం నిత్య అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో చేపట్టిన నేపథ్యంలో మహా అన్నప్రసాద వితరణ దాతగా దేవాలయ మాజీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఉన్నారు.కాగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం దేవాలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా దేవాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని దేవాలయ ఈవో నాగేశ్వర్ రావు, ఆలయ అర్చకులు రామాచారి, ఫౌండర్ శ్రీనివాస చార్యులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు

ఆలయ అర్చకులు దేవాలయ దాతలు,మాజీ చైర్మన్,ప్రతినిధులతో కలిసి గోశాల వద్ద గోమాత పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం జాతర పట్ల మండపాల ఏర్పాట్ల కోసం,అలాగే పరిసర ప్రాంతాలు రోడ్డు రవాణా మౌలిక సదుపాయాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అన్నిశాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని పేర్కొన్నారు.అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు,మామునూరు ఏసిపి తిరుపతి,సీఐ మహేందర్,ఎస్సై కుమార్,ప్రశాంత్ పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులను, పోలీస్ శాఖ అధికారులను,దాతలు,ప్రతినిధులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య,సాయిలి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ కదారి రాజు ,ఆలయ ఫౌండర్ శ్రీనివాసచార్యులు,అర్చకులు విష్ణు, మండల అధ్యక్షులు,మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు దూలం వెంకన్న, జావిద్,గోదాసి చిన్న,సంగెం మాజీ జెడ్పీటీసీ వీరమ్మ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస రమేష్ ,కొమ్మాల తాజా మాజీ ఎంపీటీసీ గోపాల్ ,ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు లావుడ్యా రాజన్న, కోల వేణు , కేలోత్ జైత్రాం,మర్రి రాజలింగం,భూక్యా రాంబాబు,వాంకుడోత్ సెల్వా, లడే రాజేశ్వర్ రావు,మండల నరేష్,ఇమ్మడి సమ్మయ్య,బోయపాటి శ్రీదేవి,యార రాజయ్య,నాగారపు సుమలత పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



నంగునూరు ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక): అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ రేణుక అన్నారు. శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలం రాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గర్భవతులు సమయానికి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాన్పు అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏ ఎన్ ఎం జ్యోతి క్లుప్తంగా వివరించారు. బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రతలు పాటించాలని సూచించారు. గర్భవతులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి ప్రణాళిక తయారు చేసుకొని ప్రసవం అయ్యేంతవరకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు రేణుక, శ్రీలత, ఆశ వర్కర్ రాధ కృష్ణ, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

## విఠలేశ్వర దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



వెల్దుర్తి, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని హనుమాన్ దేవాలయంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, హౌస్ ల మల్లేష్ చారి, కేపీ గణేష్, నవీన్, కిచ్చుగారి శీను, యుగంధర్, మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## వీర హనుమాన్ దర్శించుకున్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్12(తెలంగాణ పత్రిక)హనుమాన్ జయంతి సందర్భంగా టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ రోజు జహీరాబాద్ పట్టణం చిన్న హైదరాబాద్ గ్రామంలో గల శ్రీ వీర హనుమాన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపినారు హనుమాన్ దర్శించుకున్న వారిలో నాయకులు డి.మాణిక్ ప్రభు గౌడ్ చెంగల్ జైపాల్ నారాయణ తదితరులు ఉన్నారు

## భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేసిన డిపో మేనేజర్

నర్సంపేట ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక): ఆర్టీసి నర్సంపేట డిపో ఆవరణలో శనివారం రోజు శ్రీ సీతారాములు కళ్యాణ తలంబ్రాలు ముందస్తుగా బుకింగ్ చేసుకున్న డిపో ఉద్యోగులు సీతా రాముల భక్తులకు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీతా రాముల కళ్యాణం ప్రత్యక్షంగా చూడలేకపోయినా భక్తులకు తలంబ్రాలు, ముత్యాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించిన ఎండి సజ్జనార్ సార్ కి దేవాదాయశాఖ వారికి ధన్యవాదములు తెలియజేసి పవిత్ర శుభాకార్యలకు ఈ తలంబ్రాలు అక్షింతలుగా ఉపయోగ పడతాయని తెలియజేసారు. బుకింగ్ ఏజెంట్లుగా చేసిన డిపో ఉద్యోగులు కార్గో మార్కెటింగ్ ఎగ్సిగీటివ్ నరేందర్,రవీందర్, రాంబాబు, పుష్పలీల, ఏ డి సి నారాయణ ని అభినందించారు. అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ ఆఫీస్ స్టాఫ్ వెంకటరెడ్డి శ్రీను,కిషోర్, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, బాబు డిపో ఉద్యోగులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గావ్ చలో-బస్తీ చలో"అభియాన్ కార్యక్రమన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు ధర్మారావు



.నల్లబెల్లి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు విచ్చేసి పార్టీ జెండాని ఆవిష్కరించారు.అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుద్ధి చేయడం జరిగింది.గ్రామంలోని నిరుపయోగంగా ఉన్నటువంటి పల్లె దావకాన ఉపయోగానికి రాని గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది.గ్రామంలోని కార్యకర్తలో ప్రతి ఒక్క గల్లి గల్లి తిరిగి సందర్శించడం జరిగింది.గ్రామంలోని ముఖ్యమైన కూడలిలో మహిళలతో గ్రామ పెద్దలతో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లాభర్థిదారుల కుటుంబాలను కలిసి కేంద్రం ఇచ్చినటువంటి పథకాల గురించి వివరించడం జరిగింది.గ్రామంలో ఉన్నటువంటి కుల పెద్ద మనుషులను కలిసి వారి కులానికి సంబంధించినటువంటి సమస్యల గురించి చర్చించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ధర్మారావు మాట్లాడుతూ..గత 45 ఏళ్ళ ప్రయాణంలో కార్యకర్తల త్యాగం శ్రమ సేవ భావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొంది.ఈ ప్రయాణంలో ఆరు సంవత్సరాలు అటల్ బీహార్ వాజ్పేయి నేతృత్వంలో ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు.తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుంది రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు.రాష్ట్ర రైతంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు యంత్రికరణ మద్దతు ధర కిసాన్ సమ్మన్ నిధి సాయం బీమా రుణాలు అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు.గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వేచించిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి కమ్మంపాటి పుల్లారావు , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు వడ్డేపల్లి నరసింహారాములు , గొట్టికొప్పుల రాంబాబు ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు నల్లబెల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక . దందా ను అరికట్టడం లో అధికారులు విఫలం

### సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్....

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఎప్రిల్,12 (తెలంగాణ) పత్రిక:చిట్యాల టేకుమట్ల మండలంలో విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతోంది నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని మండలాలకు ఇతర నియోజకవర్గాలకు కూడా ఇక్కడి నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు ప్రభుత్వ వర్కులకు లేదా ఇల్లు కట్టుకుంటే ఇసుకను తరలించాలని చెప్తూనే విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది ఒకపక్క వేసవి ఎండలు విపరీతంగా కొడతా ఉన్నాయి చలి వాగు ప్రవహిత ప్రాంతాల్లో ఉన్నటువంటి త్రాగునీరు బోర్లు ఎత్తిపోతున్నాయి ప్రజలకు తాగడానికి కూడా నీళ్లు దొరికే పరిస్థితి రానున్న కాలంలో కానరావడం ఉండదు అయినప్పటికీ ఇసుక దందా మాత్రం ఆగడం లేదు కనీసం ఇసుక తరలిస్తున్న వెహికల్స్ కి కనీసం కాగితాలు లేని పరిస్థితి డ్రైవర్ కులైసెన్స్ ఉండదు మైనర్ వల్లే బండిని నడుపుతున్నారు వాళ్ళ ఇష్టానుసారంగా రోడ్డుపైన ఉరుకుతున్నారు అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈ రెండు మండలాలలో ఉన్నటువంటి ఇసుకను పరకాల ప్రాంతాలలో డంపు చేసుకుంటూ పట్టణ ప్రాంతాలకు విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ఇన్సూరెన్స్ ఉన్న బండి ఒక్కటి కానరావడం లేదు ఇంత విచ్చలవిడి దందా జరుగుతున్న ఎందుకు పట్టించుకోకపోవడం లేదు అని అడుగుతా ఉన్నాం తక్షణమే ఇసుక దందానుఅరికట్టే సహజ వనరులను రాత్రనకా పగలనకా విచ్చలవిడిగా దోసకా పోతున్నారు కొందరు వ్యక్తుల అక్రమ సంపాదన కోసం విచ్చలవిడి దందా కొనసాగిస్తున్నారు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసిన సి పి ఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మరేపల్లి యల్లేష్ డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ దవాఖాన డెవలప్మెంట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక)పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీతో ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి కార్యక్రమాలు. పలు సమస్యలు గురించి చర్చించిన డెవలప్మెంట్ కమిటీ. అనంతరం ప్రభుత్వ దవాఖాన పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. దవాఖాన పరిశుభ్రత డాక్టర్స్. సిబ్బంది వివరాలు. ఇన్ పేషెంట్స్. ఔట్ పేషెంట్స్. వివరాలు తెలుసుకొని రికార్డులు పరిశీలించి. దవాఖానాలో ఇన్ పేషంట్ లకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండాలని.రోగుల పరిస్థితి తెలుసుకొని సకాలంలో చికిత్స చేయాలని ఎమర్జెన్సీ కేసులలో మానవనియ కోణంలో రోగులకు తక్షణం వైద్య సేవలు అందించాలని డాక్టర్స్, సిబ్బందికి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన సూపర్నెంట్ కేవిఎల్, దవాఖాన డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్, దవఖాన సొసైటీ డెవలప్మెంట్ కమిటీ మోరిశెట్టి



సాంబశివరావు, ఎండి ఫయాజ్ అలీ, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



వెల్దుర్తి, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మాసాయిపేట మండలంలో జరిగింది. స్థానికుల వివరాలు.. అచ్చంపేటకు చెందిన కత్తెర బాలయ్య ఈనెల 11న తన బైక్ పై ఇందుప్రియ వెళ్లి వస్తుండగా కర్నాల్ పల్లి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. తీవ్రంగా గాయపడిన బాలయ్యను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. బంధువులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## దేవతల చెరువు నుండి పంట పొలాలకు నీరు విడుదల చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన



వెల్దుర్తి, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని దేవతల చెరువు నుండి పంట పొలాలకు నీరు విడుదల చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు కోతకు వచ్చిన సమయంలో నీరు విడుదల చేయడం వల్ల తమకు నష్టం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు అవసరం ఉన్న సమయంలో వదలలేదని, ఇప్పుడు మీరు వదలడం వల్ల పంట పొలాలు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీడువారిన పోలాలకు నీరు వదలకుండా కోతకు వచ్చిన పంటలకు నీరు వదులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

## మా భూమి రథయాత్ర కరపత్రాలను మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,12(తెలంగాణ పత్రిక): ఏప్రిల్ 14న జాతిపిత అంబేద్కర్ జయంతి రోజున బీసీ,ఎస్సీ, ఎస్టీ జాక్ మరియు ధర్మసమ్మాజ్ పార్టీ సంయుక్తంగా అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు.వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో బీసీ ఎస్సీ ఎస్టీ, ప్రజా సంఘ నాయకులు వివిధ రకాల రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరనీ వారు అన్నారు. డిఎస్పి జిల్లా జనరల్ సెక్రెటరీ మంద రమేష్, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు దూడపాక రాజు. మరియు దుడపక రమేష్, రాజు, రొంటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12ఆలేరు పట్టణానికి చెందిన కొత్తూజు శ్రీధర్ చారి రోడ్డురోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆ విషయం తెలుసుకున్న జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ,50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా జనని స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ జరిగిన సంఘటన విషయములో చింతిస్తూ,రాబోయే రోజులలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండాలుగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు పేరపు ఆనంద్ అధ్యక్షులు, మైదాం భాస్కర్ చైర్మన్,కుంతావత్ కమలాకర్ కన్వీనర్,సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు,జూకంటి సంపత్,వుల్లోజు సురేష్,బల్ల హరీష్,జూకంటి క్రిష్ణ మద్దూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వడగళ్ల బాధితులను ఆదుకోవాలి ...

**- ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి, రైతు భరోసా విడుదల చేయాలి - పంట రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలి - ఉచిత విత్తనాలను రైతులకు ఇవ్వాలి- వడగళ్ల వల్ల ధ్వంసమైన పంటలను పరిశీలించిన హరీశ్ రావు**

నంగునూరు ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక):రాష్ట్రవ్యాప్తంగా వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, పంటలకు నష్టపరిహారంతో పాటు, వానాకాలం సాగు కోసం విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం రాజగోపాలపేటలో వడగండ్ల వానలకు నష్ట పోయిన పంటలను శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్ట పోయిన రైతులను ఓదార్చారు. అనంతరం రాజగోపాలపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆరుగాలం కష్టం చేసిన రైతుల నోటికాడి బుక్కను వడగండ్ల వాన కొల్లగొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడగళ్ల వాన వల్ల 80 శాతం వడ్లు రాలి పోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. మిగిలిన పంట కోస్తే కోత కూలీ గిట్టుబాటు అయ్యే పరిస్థితులు కూడా లేవన్నారు. నంగునూరు మండలంలోని 11 గ్రామాలలో 5,327 ఎకరాలలో వరి పంట, 2,500 లలో ఎకరాలలో మామిడి, కూరగాయలతో పాటు ఇతర పండ్ల తోటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం మీద పది వేల ఎకరాలలో వివిధ పంటలు వడగళ్ల వాన వల్ల ధ్వంసం అయ్యాయని తెలిపారు. నష్టపోయిన పంటలకు ఇన్ పుట్ సబ్సిడీతో పాటు, నష్టపరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు వానాకాలం సాగు కోసం విత్తనాలను ఉచితంగా అందివ్వాలని కోరారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్ పుట్ సబ్సిడీ, నష్టపరిహారం, ఉచిత విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వడగళ్ల వానకు 1,350 ఎకరాలను పంట నష్టం జరిగిందని తెలిపారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారులు నివేదిక సైతం పంపారని, వీటికి నష్టపరిహారం ఇవ్వాలని అడిగితే ఉత్తర్వులు లేవని ఉన్నతాధికారులు చెబుతున్నారని వాపోయారు. ఈ విషయమై అసెంబ్లీలో తాను ప్రశ్నిస్తే పరిశీలిస్తున్నట్లు సమాధానం చెప్పారని తెలిపారు. సంవత్సరం దాటినా ఇంకా పరిశీలనలోనే ఉందా అని నిలదీశారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.ఆరు వేల నుంచి రూ.10 వేలకు పెంచి పరిహారం అందించామన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా, రూ.రెండు లక్షల లోపు పంట రుణాలు మాఫీ, కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని గొప్ప గొప్ప మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరమున్నర కాలం దాటినా రైతు భరోసా, రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా రైతులను మోసగిస్తున్నారని విమర్శించారు. వానకాలంలో రూ.9,000 కోట్ల రైతు భరోసా ఇవ్వలేదని చెప్పారు. ఈ యాసంగి కాలం పూర్తయి మళ్లీ వాన కాలం దగ్గర వస్తోందని, యాసంగికి సంబంధించి రూ.9,000 కోట్లకు ఇస్తానన్న రైతు భరోసాలో రూ. మూడు వేలు తగ్గించి కేవలం రూ.4,000 కోట్లు మాత్రమే సగానికంటే తక్కువ మంది రైతులకు ఇచ్చి చేతులు ఎత్తేసిందన్నారు. గత వానాకాలం రైతు భరోసా రూ.9,000 కోట్లు, ప్రస్తుత యాసంగి కాలంలో ఇంకా ఇవ్వని రైతు భరోసా రూ.5,000 కోట్లు కలిపి మొత్తం రూ.14 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎగబెట్టిందని ఆరోపించారు.రూ.14 వేల కోట్లు రైతు భరోసా ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు కాలేదని వాపోయారు. "రాజగోపాలపేటకు చెందిన రైతు రాగుల బాలయ్య భార్య బాలమ్మకు మూడెకరాల పొలం ఉంది. రెండు లక్షల పైనున్న రుణాన్ని నూటికి రూ.3ల చొప్పున మిత్తికి అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని చెప్పారు. వీరి పరిస్థితి గోరుచుట్ట మీద రోకటి పోటులా తయారైందన్నారు. "ఇదే గ్రామంలో మూడెకరాల భూమి ఉన్న రైతుకు రైతు భరోసా రాలేదు. ఎందుకు రాలేదని ఆరా తీస్తే, ఆ రైతు భూమి కలిగిన సర్వే నంబర్ లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణం రికార్డులలో నమోదు అయి ఉండడంతో రైతు భరోసా మంజూరు కాలేదు. ఇలా రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదు అయిన సర్వే నంబర్లలో పట్టా భూమి కలిగిన రైతులందరికీ రైతుబంధును ఆపేశారు. రికార్డులలో ఎక్కువ భూమి నమోదయితే రెవెన్యూ రికార్డులను సరి చేయకుండా రైతు భరోసా ఆపేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇలా వివిధ కారణాలతో రైతు భరోసాను, రైతు రుణమాఫీని సగం మంది రైతులకు అమలు చేయకుండా పూర్తిస్థాయిలో అమలు చేశామంటూ ప్రభుత్వం గొప్పలు చెబుతోందని విమర్శించారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధును ఆపలేదని గుర్తు చేశారు.

రైతు బీమా జాడలేదు.. పంటల బీమా పత్తా లేదు.

రైతు బీమా అమలు కావడం లేదని, గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గొప్పగా చెప్పిన పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతు బీమా పకడ్బందీగా అమలయిందని తెలిపారు. మరణించిన రైతు కుటుంబాలకు వారం రోజుల్లోగా రూ.5 లక్షల రైతు బీమా డబ్బులు అందాయని గుర్తు చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు బీమా డబ్బులు రావడం లేదన్నారు. రైతు బీమా డబ్బుల కోసం చాలామంది రైతులు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రైతు బీమాను ఆపేశారా, లేక బీమా ప్రీమియం చెల్లించడం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందని రైతులకు మేలు చేసే పథకాన్ని ఆపేయడం సరికాదన్నారు. పంటల బీమా పథకం కూడా అమలు కావడం లేదని చెప్పారు. పంట బీమా పథకానికి బడ్జెట్లో డబ్బులు కేటాయించినట్లు ప్రకటించినా ఒక్క రైతుకు కూడా పంటల బీమా డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు.

రాయితీ విత్తనాల జాడేది...

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సబ్సిడీ విత్తనాలు సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. కే సీ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కందులు, పెసర్లు, వేరుశనగ, వరి విత్తనాలను సకాలంలో రాయితీపై అందించినట్లు తెలిపారు. వానాకాలం ప్రారంభానికి ముందు పచ్చిరొట్ట విత్తనాలను కూడా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయితీ విత్తనాలను సకాలంలో సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. దీంతో రైతులు అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయక తప్పని పరిస్థితి నెలకొంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించకపోవడం వల్ల గత వానాకాలంలో పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో అందివ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలతో పాటు, పచ్చి రొట్ట విత్తనాలను రాయితీతో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 11 మరియు "భారతరత్న," 'రాజ్యాంగ శిల్పి" బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 ఉత్సవాలను పురస్కరించుకొని పాఠశాలలో నేడు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానానికి ప్రత్యేకగా ప్రపంచం చేత కీర్తించబడ్డారనీ వారి జన్మదినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా పరిగణిస్తూ గౌరవించిందని రాజ్యాంగ రచనలో వారి సేవలు అనుపమానమని అనిత సాధ్యమని కొనియాడారు మహాత్మ జ్యోతిబాపూలే నాడు స్త్రీలకు బడుగుబలహీన వర్గాలవారి చదువులకుపాఠశాలలో నెలకొల్పి వారి ఉన్నతికి బాటలు వేశారని దేశానికి వారుఅందించిన సేవలు చిరస్మరణీయుమని మహనీయుల ఆశయాలకనుగుణంగా విద్యార్థులు విద్యలో రాణిస్తూ ఉన్నతశిఖరాలధిరోహించాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు జానకి రాములు అన్నపూర్ణ ఎన్ నరసింహారావు ఎం మాధవి ఎం భానుమతి అశ్రున్ నాగమణి కొణతం వెంకట్రెడ్డి బాలు బికోజి రామ్మూర్తి ఎన్ వి కట్ట శ్రీనివాస్ రెడ్డి కె శ్రీనివాసరావు లాల్ నగేష్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లయోలా పాఠశాల ఘటనపై విచారణ



వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో శుక్రవారం రోజున యూకేజీ విద్యార్థినినీ ఉపాధ్యాయురాలు కొట్టిన ఘటనపై శనివారం రోజున పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టడం జరిగింది. పత్రికల్లో ప్రచురితమైన వార్తలను పరిగణలోనికి తీసుకుని విచారణ చేపట్టినట్టు తెలిపారు. జరిగిన ఘటనపై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా సంఘటనకు బాధ్యత వహిస్తూ క్రమశిక్షణ చర్యలు కింద సంబంధిత ఉపాధ్యాయురాలిని పాఠశాల నుండి తొలగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపిందని అన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు చేపడతామని యాజమాన్యం తమకు తెలిపిందని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి లయోలా పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులను కొట్టడం, గాయపర్చడం లాంటివి నిబంధనలకు విరుద్ధమైన చర్యలని అన్నారు. ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యం ద్వారా లిఖితపూర్వక వివరణను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగిందని అన్నారు.

## మండుటెండల్లో సైతం పొంగిపొర్లు తున్న చెరువులు, కుంటలు:మాజీ మంత్రి హరీష్ రావు

చిన్నకోడూరు, ఏప్రిల్ 12,(తెలంగాణ పత్రిక):మండుటెండలో సైతం చెక్ డ్యాం లు మత్తడి దుంకడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలో గోనేపల్లి, ఇబ్రహీం నగర్, రామునిపట్ల, రామన్నపల్లి, గ్రామాలలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గోనేపల్లి బ్రిడ్జిపై నుంచి వెళ్తూ అక్కడ కాసేపు ఆగి పొంగి పొర్లుతున్న చెక్ డ్యామును చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఎవరు ఏమనుకున్నా కాలేశ్వరం ప్రాజెక్టు రైతులకు జీవనాధార నదిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్

**- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి - దక్షణాది రాష్ట్రాలపై వివక్ష, విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకులపట్ల అప్రమత్తంగా ఉండాలి- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి- సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రంపై తిరగబడాలి- భగత్ సింగ్ వర్ధంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నినదిద్దాం- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా- సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాతనగర్లో భారీ ర్యాలీ- మానవాహారం నిర్మించి కేంద్రంపై నిరసనగళం విప్పిన సిపిఐ**

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక):భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్బర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబేద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు,




జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తాం.. రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది

**వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్**

నంగునూరు, ఏప్రిల్ 12( తెలంగాణ పత్రిక): అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం మండలం ముండ్రాయి, వెంకటాపూర్ గ్రామాలలో వడగళ్ల వానతో నష్టపోయిన గ్ర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం జరిగిన వివరాలను రైతులు మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అకాల వర్షాలతో పంట నష్టపోవడం దురదృష్టకరమని అన్నారు. మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం, రాళ్ల వాన మూలంగా వివిధ పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు పంట నష్ట వివరాలను పరిశీలించి వెంటనే నివేదిక అందజేయాల్సిందిగా ఆదేశించామన్నారు. సిద్దిపేట జిల్లాలో పంటలకు ఎక్కువ నష్టం జరిగిందని, తర్వాత సిరిసిల్లలో జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ... జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు. 6,400 ఎకరాల్లో వరి, 1,200 ఎకరాల్లో మామిడి, 1,600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందని చెప్పారు. సర్వే నెంబర్ల వారీగా రైతులు ఇష్ట పోయిన వివరాలను వ్యవసాయ, ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయిలో



అంచనా వేస్తున్నారని తెలిపారు. నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి పూర్తి నివేదిక ఇస్తామని వివరించారు.

## అన్నపై అఘాయిత్యానికి పాల్పడ్డ తమ్ముడు

ఎబ్బేరు వనపర్తి జిల్లా12 ఏప్రిల్( తెలంగాణ పత్రిక ) పెబ్బేరు మున్సిపల్ పట్టణలో 5వ వార్డు చెలిమిళ్ళ కు చెందిన, మౌలాలి, తండ్రి పేరు కృష్ణయ్య, వయసు 30 సంవత్సరాలు, కులం బైండ్ల, వృత్తి ఎలక్ట్రిషన్, నివాసం చెల్లిమిళ్ళ గ్రామం. తేది 10.4. 2025 నాడు రాత్రి మౌలాలి తన సొంత పని నిమిత్తం రాంపుర్ గ్రామానికి వెల్లగా రాత్రి సమయంలో తన భార్య ఇంట్లో ఎవరూ లేరని మౌలాలి పాలేల్ల ఇంట్లో పడుకోవడానికి వెళుతుండగా మౌలాలి సొంత అన్న ఆయన రాజు వయసు 37, నివాసం చెలిమిళ్ళ గ్రామం, మౌలాలి భార్యని అక్కడికి ఎందుకు వెళ్లి పడుకుంటున్నావు అన్న విషయంలో కొంత గొడవ జరగగా మౌలాలి భార్య జరిగిన విషయం తన భర్తకు చెప్పడంతో మౌలాలి ఇంటికి వచ్చి రాత్రి 9 గంటల సమయం లో తన అన్నని కట్టెతో తలపై కొట్టడం జరిగింది గాయపడిన రాజు వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని శనివారం రోజు పిర్యాదు ఇవ్వగ మౌలాలి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## కేసీఆర్ వైల్డ్ ఫైరేనా..?

మెదక్: తెలంగాణ గట్టుపై సరికొత్త రాజకీయం. రోజుకో హాట్ టాపిక్. ఎన్నో పొలిటికల్ ఇష్యూస్. డెవలప్‌మెంట్ ఏదైనా రాజకీయమంతా ఆయన చుట్టే. విమర్శ అయినా..పొగడ్తా అయినా..ఆయన మౌనంగా ఉన్నా..మాట్లాడినా..అన్నింటా గులాబీ దళపతి ప్రస్తావన ఉండాల్సిందే. సీఎం రేవంత్ సవాల్ చేసినా..మంత్రులు రెచ్చిగొట్టినా సైలెంట్‌గా ఉంటూ.. ఇటు బీఆర్ఎస్ పార్టీలో అటు ప్రజల్లో..పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తిరేపుతూ వచ్చిన కేసీఆర్ ఎట్టకేలకు మౌనం వీడారు.ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో జహీరాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన గులాబీ బాస్..గంభీరంగా అన్నీ గమనిస్తున్నానని చెప్పారు. తాను కొడితే మాములుగా ఉండదంటూ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతామన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి జిల్లా భువనగిరి ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు.రాజపేట మండలం పాముకుంట గ్రామంలో సిసి రోడ్డును, మల్లగూడెం గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి,సీసీ రోడ్డును, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.సింగారం గ్రామంలో సీసీ రోడ్డును,బూర్గ పల్లి,బొందుగుల, గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



చేర్యాల ,ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక):హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు గ్రామాలలోని హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి, అది ఆంజనేయ, అభయాంజనేయ దేవాలయాల వద్ద ఆలయ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ఫల పంచామృతాలు, 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారికి పల్లకిసేవ నిర్వహించారు. హనుమాన్ దీక్షా పరులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.శ్రీరామ భక్తుడైన ఆంజనేయుడు.. ధైర్యం, భక్తి, విశ్వాసం, సేవా తత్వానికి ప్రతిరూపమని ప్రజలందరిపై ఆంజనేయుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఆనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## గుండెపోటుతో ఎంపీడీవో మృతి



నిర్వహిస్తున్న మహమ్మద్ హుస్సేన్ శనివారం గుండెపోటుతో మరణించారు. శనివారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైన హుస్సేన్ ను హైద్రాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా గుండెపోటు రావడంతో మార్గమ ధ్యంలో చనిపోవడం జరిగింది. మంచికి మారుపేరుగా..ప్రజలకు సేవలు అందిస్తూ..సున్నితమైన మనస్తత్వం తో..ఎవ్వరిని నొప్పించకుండా..విధులను నిర్వహించిన ఎంపీడీవో మహమ్మద్ హుస్సేన్ గుండెపోటుతో మరణిం చడంతో కుటుంబ సభ్యులు, తోటి ఉ ద్యోగులు, మొగుళ్లపల్లి మండల ప్రజలు దిగ్భ్రాంతికి లోనైనారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాక మొగుళ్లపల్లి మండల ప్రజలకు తీరని లోటని అధికారులు మండల ప్రజలు అన్నారు.

## పాటిమీద ఘనంగా హనుమాన్ జయంతి



పాలకుర్తి ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన, భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి (హనుమాన్ జన్మోత్సవం) సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మండల దీక్ష స్వీకరించారు. వేదపండితులు గంగు. రఘు శర్మ ఆధ్వర్యంలో తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలం దౌలత్ నగర్ బాజు తండా మాజీ ఎంపీటీసీ మాలోత్ రవీందర్ కూతురి వివాహా వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారివెంట మాజీ జిల్లా రైతు బందు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు నాయకులు చిదు రు తిరుపతి నాగుల బాబు రంగు కుమార్ చీమల బిక్షపతి మాలోత్ లాల్ యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ ఉన్నారు.



# పేదవారి కడుపు నింపేలా ప్రజా ప్రభుత్వ పాలన

### - రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి కొండా సురేఖ-మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,12, (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఊహించని స్పందన కనబడుతుందని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తెలిపారు. శనివారం రోజున వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 12వ డివిజన్ దేశాయిపేట లోని రేషన్ కార్డ్ లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద, జి డబ్ల్యు కమిషనర్ అశ్వినీతానాజీ వాకాడే పాల్గొన్నారు. కాగా, మంత్రి కొండా సురేఖ రాకతో వారి కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటికి ఏ రాజకీయ నాయకుడు ఇప్పటివరకు రాలేదని మంత్రి కొండా సురేఖ రావడంతో నిజమైన పండగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు. రేషన్ కార్డులో వచ్చిన సన్నబియాన్ని లబ్ధిదారులు వంట చేసి వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని మంత్రి



కొండా సురేఖ అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని ఇప్పుడు రేషన్ షాప్ లో సన్న బియ్యం కోసం పోటీ పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు.

# సమాజాన్ని బీటలు వార్చేందుకే... వక్ఫ్ చట్టం

### సిపిఐ నేత ధనుంజయ నాయుడు ఘాటు విమర్శ

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 సమాజాన్ని విభజించి హిందూ సమాజం పై పట్టు సాధించేందుకే ఎన్ డి ఏ ప్రభుత్వం కంకణం కట్టుకొని ఇటీవల వక్ఫ్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ఆరోపించారు. శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ బృందంతో కలిసి వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఉన్న మెజారిటీ మతస్తులైన హిందువుల ఓటర్లను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నమే ఈ చట్టం అని, 2019 కంటే 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ 60 పార్లమెంట్ స్థానాలను కోల్పోయిందని, ప్రజలు బిజెపికి దూరమవుతున్న విషయం తెలుసుకున్న బిజెపి వారు మతాల మధ్య చిచ్చులు పెట్టి ప్రధానంగా ముస్లిం మతాన్ని టార్గెట్గా చేసుకొని వారి మతానికి చెందిన ఆస్తులను మదర్సాలను వారి స్మశాన వాటికలను, వారి మసీదులను వారి ఆస్పత్రులను ఇతర ఆస్తులను స్వాధీన పరచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఇట్టి చట్టాన్ని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి డి రాజా అత్యున్నత




న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు. దేశంలోని అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు ప్రజల క్షేమం కోరుకునే వాళ్లంతా మతపరమైన విభజనను వ్యతిరేకించాలని ఇది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని ఒకపక్క దేశవ్యాప్తంగా పర్యావరణం దెబ్బతిని మానవ మనుగడతో పాటు జీవకోటి మనుగడ పేను సవాలుగా మారిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భయంకరమైన నిరుద్యోగం తాండవిస్తుంటే ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్న మోడీ షా ద్వయం చేస్తున్న కుట్రలు ప్రజలాంతా గమనించాలని ఆయన కోరారు కార్యక్రమంలో వ్యవసాయ కలిపి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరిచే భరత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమర్రాజు వెంకట్, వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు శీలం రాంబాబు జిల్లా ఉపాధ్యక్షుడు నాగ భద్రం లాల్ సాబ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి లో భారతీయ జనతా పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యకర్తలు



వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కుందూర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి అదనపు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యకర్తలకు ఇచ్చిన సందేశాన్ని కో-కన్వీనర్ గొల్లపల్లి సంతోష్ కుమార్ కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు, కార్యకర్తలు చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడికాల శ్రీధర్, పిచ్చిరెడి,జలెందర్,ప్రతాప్ రెడ్డి, వీరస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం నియోజకవర్గ పోరాట యోధుడు

# కుంజ బొజ్జికి సీపీఎం ఘణం నివాళి

చర్ల ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)భద్రాచలం మాజీ శాసనసభ్యులు కుంజ బుజ్జి 4వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ బీహెచ్ రామయ్య భవన్లో ఘన నివాళి అర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భద్రాచలం నియోజకవర్గం అడవి వెంకన్నగూడెంలో జన్మించిన కుంజ బోజ్జి పెద్ద బాలశిక్షతో అక్షరాభ్యాసం చేసి తెలంగాణ సాయుధ పోరాట దళాలకు అండగా ఉ ంటూ క్రమంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై కమ్యూనిస్టు పోరాటాలతో ఆనాటి కాలంలో వెట్టి చాకిరి, వేతన దోపిడీ, మహిళలకు లైంగిక దాడులు, తునికాకు పోరాటాలు చేస్తూ భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యుడుగా 1985, 1989, 1994 సేవలందించి, నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిచిందంటే దానికి మూల కారణం ఆ నాటి కుంజ బుజ్జి అని కొనియాడారు. ఆయన సేవలు మరువలేవని, అధికార పార్టీ ఏది ఉన్నా అక్కడికి శాసనసభ్యుడిగా గళం విప్పి, సమస్య సాధించుకొని వచ్చే మొండి పట్టుదల ఆయన సొంతమని, ఈ ప్రాంతంలో విద్యా, వైద్యం, రోడ్డు, కరెంటు అన్నిటిలో ఏ సమస్య పైనైనా పోరాటం ద్వారా సాధించుకోవాలనే లక్ష్యంతో ఆ ఆనాటి కాలంలో ఎన్నో అవరోధాలు వచ్చినా ప్రాణాలను లెక్కచేయకుండా కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం ప్రజల కొరకు పాటుపడ్డ నీతి నిజాయితీ గల పోరాటయోధుడు సుందరయ్య అని అన్నారు. ఆశయాలను ముందుకు



తీసుకు వచ్చిన నేతా అని, నిర్బంధాలను కూడా సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో 1985 నవంబర్ 5 న కమ్యూనిస్టు నాయకులైన బత్తుల భీష్మారావు, వెంకటరెడ్డి ని కొంతమంది నరహంతకులు దారి కాపలా చేసి చంపినా దేనికీ భయపడకుండా పోరాటాలు నిర్వహిస్తూ, తన చివరి శ్వాస వరకు ప్రతి ఉద్యమంలో, ప్రతి సభలో ఆయనకు భాగస్వామ్యం అండగా ఉంటూ ఏజెన్సీ ముద్దుబిడ్డ కుంజ బోజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బి నవీన్, బందెల చంటి, పొడుపుగంటి సమ్మక్క, పామారు బాలాజీ, వరదల వరలక్ష్మి, పాముల సాంబశివరావు పాల్గొన్నారు.

# ఏడీబీ రోడ్డు పనులు ముమ్మరం

రంగంపేట:ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు ఇక పూర్తిస్థాయిలో కొనసాగ నున్నాయి. రాజానగరం, రంగంపేట మధ్య అత్యంత దయనీయంగా తయారైన ఈ రోడ్డు మరమ్మతుకు బీఎస్ఆర్ సంస్థ ఆదివారం చర్యలను చేపట్టింది. గోవిందరాజపురం,
వెంకన్నపేట, వడిశలేరు, రామస్వామిపేటల వద్ద ఏర్పడిన భారీ గోతుల్లో మెటల్ వేసి పూడ్చే పనులు జరిగాయి. ఈ గోతుల వల్ల ఇక్కడ కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి ఉండేది. బురద, వర్షపు నీరు వెళ్లేందుకు భూమిలో పైపులైను ఏర్పాటు కోసం యంత్రాలతో కాలువను తవ్వారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల తో ఈ పనులకు తరచూ ఆటంకం కలిగింది.




## కోట్లు కురిపించిన రిజిస్ట్రేషన్లు..!

విశాఖపట్టణం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ఆస్తుల క్రయ, విక్రయ రిజిస్ట్రేషన్ల ద్వారా..ఒకరోజే రూ.139 కోట్ల ఆదాయం వచ్చింది. గురువారం కూడా రూ.107 కోట్ల వరకు ఆదాయం వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.246 కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యాయి.భూముల కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వచ్చాయి. సవరించిన విలువలతో రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం పెరిగింది. దీంతో ఛార్జీల భారం పడకుండా.. ఎక్కువ మంది రిజిస్ట్రేషన్లు చేయించుకు న్నారు. ఆస్తుల క్రయ, విక్రయదారులతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రద్దీగా కనిపించాయి. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోనే ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఎక్కువ ఆదాయం వచ్చిన టాప్ 10 జిల్లాల వివరాలు ఇలా ఉన్నాయి. 1.విశాఖపట్నం- రూ.16.94 కోట్లు, 2.గుంటూరు- రూ.16.92 కోట్లు, 3.ఎన్టీఆర్ జిల్లా- రూ.12.07 కోట్లు,4.తూర్పుగో దావరి- రూ.11.35 కోట్లు, 5.తిరుపతి- రూ.8.94 కోట్లు, 6.కృష్ణా జిల్లా- రూ.6.69 కోట్లు, 7.కాకినాడ- 6.14 కోట్లు, 8.పశ్చిమ గోదావరి- రూ.5.78 కోట్లు, 9.నెల్లూరు-రూ.5.69 కోట్లు,10.అనంతపురం- రూ.5.19 కోట్లు, 20 శాతం వరకు.. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపైచర్చ జరుగుతుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతా యనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ.. కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని ప్రకటించారు. రాష్ట్రవ్యా ప్తంగా సగటున 0నుంచి 20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుదల ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు 0శాతం మాత్రమే ఉంటాయి. విజయవాడ, విశాఖపట్నం తోపాటు కోనసీమ, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి. మరికొన్ని చోట్ల ఛార్జీలను తగ్గించారు.

# నిరుపయోగంగా అశ్వాపురం బస్టాండ్!

### ఎండలో మగ్గుతున్న ప్రయాణికులు..! పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు..?

భద్రాద్రి కొత్తగూడెం: కర్నే బాబురావు భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం బస్టాండ్ ఎందుకు వినియోగంలోకి తీసుకురావడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసమర్థత, నిర్లక్ష్యమా, మాకేందుకులే ఆలోచన ధోరణి కారణమా అని విమర్శిస్తున్నారు. రూ.లక్షల ప్రజాధనంతో నిర్మించిన బస్టాండ్ నిరూపయోగంగా ఉందని, ప్రధాన రహదారిపై ఎండలోనే ఉ ండవలసి వస్తుందని అధికారులకు ప్రజా ప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుండి ప్రతిరోజు హనుమకొండ, విజయవాడ, ఖమ్మం, విశాఖపట్నం, గుంటూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు అనేక మంది ప్రయాణిస్తూ ఉంటారు. బస్టాండ్ లేక మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిరూపయోగంగా ఉ న్న బస్టాండ్ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. బస్సుల కోసం ఎండలో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా లేని పరిస్థితి.

## పంచాయతీల్లో స్వచ్ఛత ఏదీ?



పుట్టపర్తి:పల్లెసీమలు పరిశుభ్రంగా ఉండాన్న లక్ష్యంతో స్వచ్ఛభారత్ కింద వాహనాలను పంచాయతీలకు కేటాయించారు. గత ప్రభుత్వం నిర్వహణలో నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేకపోవడంతో స్వచ్ఛ వాహనాలు మూలకు చేరాయి. దీంతో చాలా చోట్ల చెత్తసేకరణ ప్రక్రియ ఆగిపోయింది. వీధులు అపరిశుభ్రతగా మారి, రహదారులపైన చెత్తదిబ్బల దర్శనమిస్తున్నాయి. రూ.కోట్లు ఖర్చుచేసి పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు స్వచ్ఛభారత్ కింద వాహనాలు ఇచ్చారు. నిర్వహణతోపాటు కార్మికులకు వేతనాలు ఇవ్వక మూలనపడ్డాయి. కనీసం మరమ్మతులు చేయించకపోవడంతో వాహనాలు తుప్పుపట్టాయి. కొన్ని విడిభాగాలు అపహరణకు గురయ్యాయి. జిల్లాలో ఆరు ఆటోలు, 25 ట్రాక్టర్లు, 310 రిక్షాలు మరమ్మతులకు గురికావడంతో ఆపేశారు. వీటికితోడు వాహనాలను నడిపేందుకు 15మంది డ్రైవర్ల కొరత ఉంది. మేజర్ పంచాయతీ తలుపులలో రెండు ట్రాక్టర్లు, ఆటో, పది రిక్షాలు ఉన్నాయి. వాటిలో ఐదు ఆటోలను మూలనపెట్టారు. దీంతో అవి తుప్పుపడుతున్నాయి. మురుగు కాల్వల్లో పూడిక తొలగించే మినీ జేసీబీ నిరుపయోగంగా మారింది. రూ.లక్షల విలువైన జేసీబీని ఆరుబయట పడేశారు. ఫలితంగా పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. కదిరి గ్రామీణం: కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి, పట్నంలో ఆటోలు మరమ్మతులకు వచ్చాయి. కుమ్మవాండ్లపల్లిలో ఆటో బ్యాటరీ అపహరణకు గురైంది. మొటుకుపల్లి, కాళసముద్రం డ్రైవర్లు లేక నిలిపేశారు. మండలంలోని 36 రిక్షాల్లో సగానికి పైగా మూలన పడేశారు. కొత్తగా మంజూరైన వాహనాలను వినియోగించకుండానే తుప్పుపడుతున్నాయి. దీంతో రోడ్లపై చెత్త, వీధుల్లోకి మురుగు చేరుతోంది. పలు పంచాయతీల్లో చెత్తసేకరణ వాహనాల్లో కొన్ని పని చేయడంలేదు. కొన్నింటికి డ్రైవర్ల కొరత ఉంది. మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

## అధికార బలం.. అవినీతికి ఊతం

పుట్టపర్తి :గత వైకాపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణశాఖ ఏఈ హరిప్రసాద్రెడ్డి అవినీతి, అక్రమాలకు అడ్డే లేకుండా పోయింది. ఎందుకంటే ఆయన అవినీతి కార్యాకలాపాల్లో అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు భాగస్వామ్యం ఉంటడమే. ఒక మండలంలో అవినీతికి పాల్పడటం.. మరో మండలానికి బదిలీ కావడం.. ఇలా ఐదేళ్లపాటు ఇష్టారాజ్యంగా వెళ్లినా విచారణ చేపట్టిన దాఖలాలు లేవు. వైకాపా నాయకుల అండదండలతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగింది. పెనుకొండ, నల్లమాడ, కొత్తచెరువు, ఓడీసీ మండలాల్లో హరిప్రసాద్రెడ్డి స్వాహాపర్వం యథేచ్ఛగా సాగింది. కొత్తచెరువు మండలంలో 6వేల బస్తాల సిమెంటు స్వాహా చేయడంతోపాటు లబ్ధిదారులకు అందాల్సిన దాదాపు వెయ్యి టన్నుల ఇసుక కూపన్లను పక్కదారి పట్టించిన వైనంపై ‘ఇవ్వకున్నా ఇచ్చినట్లు...అంతా కనికట్టు’ శీర్షికన 2022, మేలో ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. అప్పట్లోనే అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చినా అధికారులు మిన్నకుండిపోవడం గమనార్హం.

# ఆయిల్ ఫామ్ సాగుతో ఏడాదంతా ఆదాయం ...

## - రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నంగునూరు, ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక):రాజకీయాలకు అతీతంగా రైతులు పంట మార్పిడి చేసుకొని ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, దీనివల్ల ఏడాదంతా ఆదాయం వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. జూన్ నెలాఖరులోగా నర్మెట్టలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేటలో నిర్మిస్తున్న ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని, పంట విస్తీర్ణం పెంచడంపై జిల్లా కలెక్టర్ వారం వారం పర్యవేక్షించాలని చెప్పారు. సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం మధ్యలో ఉండడంవల్ల అన్ని ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. సిద్దిపేట మిగిలిన అన్ని ప్రాంతాలకు మోడల్ గా ఉండాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లాలో కావలసినన్ని నీటి వనరులు, మంచి నేల అందుబాటులో ఉందని, రైతులందరూ ఆయిల్ ఫామ్ పండించాలని కోరారు. తాను మంత్రిగా సెక్రటేరియట్లో పెట్టిన మొదటి సంతకం నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మీదనే అని చెప్పారు. దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఈ ఫ్యాక్టరీ ఆదర్శంగా రూపుదిద్దుకోవాలని అన్నారు. ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలోనే ఏకైక ఆయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ అని చెప్పారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాల భయం లేకుండా పండించే పంట ఆయిల్ ఫామ్ అని చెప్పారు. రైతులు ప్రకృతిని దృష్టిలో పెట్టుకొని పంట పండించాలని కోరారు. తక్కువ ఖర్చుతో బిందు సేద్యంతో సాంకేతికంగా పర్యవేక్షణ తీసుకుంటే సంవత్సరమంతా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ ఫామ్ పంట నుండి ఆదాయం వస్తుందన్నారు. రైతు నిలబడాలంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే, తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని కోరారు. దేశంలో ఫామ్ ఆయిల్ దిగుమతి చేసుకోవడం ద్వారా విదేశీ మారకంలో నష్టపోతున్నామని చెప్పారు. పామాయిల్ కొరతతో లక్ష కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం విదేశాలకు తరలి వెళుతోందని వాపోయారు. ఆయిల్ ఫామ్ పంటలు పండించడానికి ఎకరానికి రూ.51 వేలను నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పండిన పంటకు రవాణా చార్జీలు చెల్లించి ఫ్యాక్టరీకి తరలించిన మూడు రోజుల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు కురియన్ క్షీర విప్లవం తీసుకొచ్చారని చెప్పారు. పాల ఉత్పత్తి కేంద్రం కావడానికి ఇల్లిల్లు తిరిగి రైతులను చైతన్య పరిచారని వివరించారు. క్షీర విప్లవం తెచ్చిన కురియన్ మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ సాగు విప్లవాన్ని తీసుకొస్తున్నారని చెప్పారు. మంత్రి వర్గంలో విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేశారని తెలిపారు. తుమ్మల నాగేశ్వరరావు రైతులకు మార్గదర్శకత్వం చేయాలని కోరారు. మెట్ పల్లి, బోధన్, పెద్దపల్లి ప్రాంతాల్లో చెక్కర ఫ్యాక్టరీలు పెడితే చెరుకు రైతులు ఎలా స్పందించారో.. అలాగే ఇక్కడి ఆయిల్ ఫామ్ రైతులు అందించాలని కోరారు. అధికారులు ఆయిల్ ఫామ్ వేసిన రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రైతులకు ఉపయోగపడాలని, ఇందుకోసం తన నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పంట సాగు లక్ష్యంగా పెట్టుకొని అవి విస్తీర్ణాన్ని పెంచుతామన్నారు. రైతు వేదికల ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రోత్సహిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగులో జిల్లాను మొదటిస్థానంలో ఉండేలా చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం 65 ఎకరాల్లో రూ.300 కోట్లతో జరుగుతోందన్నారు. జూన్ చివరి వరకు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మూడు ఆయిల్ ఫామ నర్సరీలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఐదు వేల మంది రైతులు 12,300 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో రైతులు అత్యధిక ఉత్పత్తి సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ ను నాలుగు సంవత్సరాలు పెంచితే 30 సంవత్సరాలు వరకు అధిక లాభం పొందవచ్చని తెలిపారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య భౌతికయానికినివాళు లర్పించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి,కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 12): పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో చనిపోయారు ఈ విషయం తెలుసుకున్న రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎల్ఐసి ఎండిఏటి ఏజెంట్ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ హెల్త్ ప్లానర్ స్వయాన వారి గ్రామం రెడ్డిపల్లి వాళ్ల స్వగృహానికి వెళ్లి వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వనజీవి రామయ్య చాలా గొప్ప వ్యక్తి అని కోటి మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా అతనికి 2017 లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని. ఆయన మన మధ్యలో లేకపోవడం తీరని లోటు అని కొనియాడారు. ఈ సందర్భంగా కరాటే వేణు మాట్లాడుతూ వనజీవి రామయ్య చాలా రోజుల నుంచి పరిచయం ఉన్న గొప్ప వ్యక్తిగా అతను ఎప్పుడు వర్షాకాలం రాగానే రోడ్లమీద విత్తనాలు జరుగుతూ కనపడే వారిని ఎప్పుడూ చాలా సాధారణ మనిషిగా జీవనం కొనసాగించే వారిని అతన్ని స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు తిప్పిరెడ్డి శ్యామ్ నర్సింహారెడ్డి అనుముల ఉపేందర్ రెడ్డి మరి కొంతమంది పాల్గొన్నారు.



# మొన్న పడ్డ అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి ముల్లంగి వరి టమాటా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: సిపిఐ



సదాశివపేట, ఏప్రిల్ 12,(తెలంగాణ పత్రిక) సదాశివపేట మొన్న మండల పరిధిలో పడ్డ అకాల వర్షాలకు ముఖ్యంగా మామిడి టమాట వరి ముల్లంగి లాంటి పంటలు చాలా దెబ్బతిన్నాయినీ వాటికి ఎకరానికి 25. వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం మహిళా కార్యదర్శి తుమ్మపుడి బజ్జమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో పై విదంగా అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక నష్టాల్లో ఉన్న రైతన్నకి మోన్నపడ్డ అకాల వర్షం రైతు నెత్తిన పిడుగు పడినట్లు అయింది. రైతులు పెట్టిన పెట్టుబడిదాకా నానా ఇబ్బందులు పడతున్నారు రైతులకు అకాల వర్షం పుణ్యమా అని మరింత ఇబ్బందుల గురిగావాసి వస్తుంది రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ డిమాండ్ చేసేది ఏమనగా అకాల వర్షాల కారణంగా మండల పరిధిలో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో యాకూబ్ అలీ ఉమేష్ నాయక్ .పూలమ్మ .తస్లీమ్ .లక్ష్మీ .బి పాషా బేగం తదితరులు పాల్గొన్నారు

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

## - వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు - మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను - ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 12): ఖమ్మంరూరల్ తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, కాంపాటి రమేష్ లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు పాల్గొన్నారు.

# శాయంపేట ఎస్సీ కాలనీలో మారపెల్లి సమ్మయ్య ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

## - పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..-మండలంలోని 842 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1,59,60,000 విలువ కలిగిన జంబో చెక్కును అందజేసిన ఎమ్మెల్యే..






జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 12 (తెలంగాణ పత్రిక):పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజవర్గం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మారపెల్లి సమ్మయ్య ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేలపై కూర్చుని భోజనం చేశారు.సమ్మయ్య కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు.స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే సమ్మయ్య కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అంతకుముందు శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. సురేఖ మండల సమాఖ్య శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 842 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1,59,60,000 విలువ కలిగిన జంబో చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించేందుకు ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

# వనజీవి రామయ్య. ప్రకృతిలో లీనమయ్యారు

## వనజీవి (దరిపల్లి )రామయ్య (87)గారి ఆత్మకు శాంతి చేకూరాలని- పక్రుతి ఆశ్రమ. కోఆర్డినేటర్. జి, సుగుణ రావు

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. పకృతి ఆశ్రమంలో. ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతు. జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకం. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం వనజీవి కృషి అభినందనీయం. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రకృతి యోధున్ని కోల్పోయింది. ప్రపంచ పర్యావరణం కోసం రామయ్య గారి త్యాగం అనన్య సామాన్యం. హరితహారాన్ని ప్రజల్లోకి తీసు తీసుకెళ్లేందుకు వారు అనుసరించిన విధానం చాలా గొప్పది.ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పారు. కోటి మొక్కల ప్రధాత ఇకలేరు. రామయ్య గారు ప్రకృతికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గాను కేంద్రం పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించింది. రామయ్య మరణం పర్యావరణానికి తీరని లోటు. ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయాం. ఆయన ఆశయాలను పనికిపుచ్చుకుందాం. చెట్లని ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి రామయ్యగారు. పచ్చదనాన్ని భావి తరాలకు వ్యాప్తి చేసిన వ్యక్తి రామయ్యగారు. వనజీవి లేని లోటు ధరిత్రికి తీరని లోటు. కొత్తగూడెంలో




2021, 2022లో మేము నిర్వహించిన ఔషధ మొక్కల ప్రదర్శనకు, ఆరోగ్య మహాసభలకు, మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చి వారి విలువైన సందేశాన్ని అందించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము. రామయ్య కుటుంబ సభ్యులందరికీ, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము,ప్రకృతి ఆశ్రమం.

# మంత్రులను కలిసిన దివ్యాంగులు

## - దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలి - ఆర్టీసీ బస్సులో దివ్యాంగులకు ఐదు సీట్లు కేటాయించాలి - ఇందిరమ్మ ఇల్లు పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలి- అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ కార్డ్స్ మంజూరు చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను కలిసి తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిజేఏసీ గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలంగౌడ్, అధ్యక్షులు చిట్యాల సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సులలో ఐదు సీట్లు వికలాంగులకు కేటాయించాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వం వారికి కట్టించి ఇవ్వాలని అన్నారు. పరిశ్రమలలో ఐదు శాతం కల్పించాలని, అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ కార్డ్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగులకు ప్రస్తుత పెన్షన్ 4 వేల రూపాయలు ఏ ఒక్కరికి కూడా సరిపోవడం లేదని ఒక పూట అన్నం తింటే మరో పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే 6 వేల రూపాయలకు పెంచి దివ్యాంగుల బతుకుల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ ప్రతి నెల ఒకటి నుండి ఐదవ తేదీ వరకు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య, గూడూరి బాబు, జింక యాదగిరి, నారాయణ, జగన్, యాకూబ్, వేణు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగే తోడ్పాటు హర్షనీయం

## - హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని హుజూర్నగర్ బా ర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సభ్యులు సాముల రామిరెడ్డి అన్నారు. శనివారం పెంచికల్దిన్నే కృష్ణకుమారి ట్రస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన ఉచిత కొట్టు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు, మహిళలు ఆర్థిక స్వలంబన కోసం శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు చేస్తూ ఉన్న ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ అవకాశాన్ని ప్రతి గృహిణి వినియోగించుకొని స్వతంత్ర ఆదాయాన్ని పెంపొందించుకునే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ట్రస్ట్ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. తన వంతు సహకారం తో పాటు ప్రభుత్వపరంగా అందించే సహకారాలకు తన తోడ్పాటు ఎల్లవేళలా



ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు, పెంచికల్ దిన మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, నెట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కవి నందిగామ రత్నకుమార్ , సుంకర ప్రదీప్తి, ఆరిబండి సావిత్రి , సావిత్రి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ క్వారీయింగ్‌పై చర్యలు తీసుకోవాలి

విజయపురం: మండలంలో గత ప్రభుత్వంలో అక్రమంగా కొండల నుంచి తోడేసిన గ్రావెల్ క్వారీపై సమగ్ర విచారణ నిర్వహించి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జమున అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లా డారు. గత ప్రభుత్వంలో కొండల నుంచి గ్రావెల్ మట్టిని అక్రమంగా ఒక సర్వే నంబరులో అనుమతి తీసుకుని మరోచోట మట్టి తవ్వి అక్రమంగా సరిహద్దున ఉన్న తమిళనాడుకు తరలించి సొమ్ము చేసుకు న్నార న్నారు. సాగవన్నారు. అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోకుంటే వారిపై చర్యలు తప్పవని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎక్కడ క్వారీ మైనింగ్ సంబంధించిన లారీలు అక్రమంగా తిరిగితే సీజ్ చేయాలన్నారు.

# ధన దాహంతో మోడీ ధరలు పెంచుతున్నారు
# పర్వతగిరి మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దహనం

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచినందుకు గాను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ మోడీ సర్కార్ కేవలం వ్యాపారం మనస్తత్వంతో నడుస్తుందని దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తానని ప్రగల్భాలు పలికిన మోడీ దేశాన్ని పాతాళానికి తొక్కేస్తున్నారని, ఈ అసమర్థత పాలన దోపిడిని ఆపాలంటే మోడీ సర్కార్ని 2028లో గద్ద దించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై మోడీ ప్రభుత్వం గుదిబండల మారిందన్నారు. నిత్యం ప్రజలపై ధరల భారం మోపిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోట్ల కుమార్, అనిల్, చిన్న పెల్లి శ్రావణ్, బొట్ల రమేష్, లోకేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# తినాలి లేకున్నా కాసిన్నీ మెతుకులు నోట్లో కుక్కుకోవాలి...
# సగం కడుపుతోనే కాలం వెల్లధీయాలి ఇదిపేదోడి దుస్థితి

**ప్రజాపాలనలో తెలంగాణలోని పేదవాడు కడుపు నింపుకోవటమే కాదు.. సంపన్నులు తినే బియ్యం పేదోడు తింటున్నాడు అంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం:వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**





వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట మండల పరిధి లోని దమ్మన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముగించుకొని గ్రామంలోని సన్న బియ్యం లబ్ధిదారు మెరుగు రాధిక -రమేష్ ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు స్థానిక నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఅనంతరం సన్నబియంతో మంచి భోజనం పెట్టిన ఆడబిడ్డ మెరుగు రాధిక -రమేష్ లకు బట్టలు పెట్టి గౌరవించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్రంలో ఉన్న ధనిక, పేద అనే తేడాలేకుండా అందరికీ కంచాల్లో ఇక సన్న బియ్యమే ఉండేలా.. ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపి కుమార్, జిల్లా అధికారులు,, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ అంతుల్**

**- ఆకట్టుకున్న "పోషణాపక్షం" కార్యక్రమం**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక): పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, ప్రతి కుటుంబంలో ఉన్న సభ్యులందరూ పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు సూపర్వైజర్ అంతుల్ పేర్కొన్నారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ ప్రాజెక్టు ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్ట్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో వెంకట్రావుపేట సెక్టార్ పరిధిలోని తొగుట మండలం లింగాపూర్ లో లింగాపూర్- 1, లింగాపూర్- 2, ఎల్ బంజేరుపల్లి సెంటర్లకు సంబంధించిన పిల్లలు, తల్లులతో పోషణాపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంతుల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోషకాహారంపై పిల్లలు, తల్లులకు అవగాహన కల్పించారు. పోషకాహారలోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున మంచి పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను తినాలని సూచించారు. రక్తహీనతకు గురికాకుండా ఐరన్ పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చేతి శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేశారు. తయారు చేసిన వంటకాలను కార్యక్రమంలో ప్రదర్శించారు. అనంతరం పోషకాలతో నిండిన ఆహార పదార్థాలను పిల్లలకు తల్లులకు పంపిణీ చేశారు. "పోషణాపక్షం" కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పోషకాహారాన్ని భుజిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, అంగన్వాడి టీచర్లు దేవమ్మ, బాలమణి, శోభ, ఆశా కార్యకర్తలు శారద, సునంద, ఆయాలు కమల, లక్ష్మి, అంగన్వాడి సెంటర్ల చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి సవాల్ ను
# స్వీకరించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



వర్ధన్నపేట, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం రేవంత్ రెడ్డి కి ఇచ్చిన సవాల్ ను స్వీకరిస్తూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణఅనంతరం ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు మీ బిఆర్ఎస్ పార్టీ ముందుగా ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేసి ఏప్రిల్ 27న వరంగల్ లో సభను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఉద్యమంలో ఉన్నప్పుడు ఆస్తుల విలువ ఎంత 10 సంవత్సరాల పాలన తర్వాత ఆస్తుల విలువ ఎంతో ప్రజలందరూ గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియాగాంధీ దయ వల్ల అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కుతోటి ఉద్యమాలను అడ్డుపెట్టుకొని దొడ్డి దారిన 10 సం. లు సీఎం గా కెసిఆర్ అయ్యారని విమర్శించారు. మళ్లీ మాయమాటలకు మోసపోవడానికి సిద్ధంగా తెలంగాణ ప్రజలు లేరన్నారు. పేద ప్రజలకు పథకాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు దగ్గరవుతుందని అలాంటి నాయకుడి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదన్నారు. మీకు మా సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు కూడా లేదన్నారు. దిగజారుడు మాటలుమాట్లాడి ప్రజలను మభ్యపెడుతూ ప్రజల్లో మనగాడ కనుమరుగైతుందని బాధతో మా సీఎం మీద ఏది పడితే అది పిచ్చిపిచ్చి కూతలు కూస్తున్నారు ఖబడ్దార్ మీ స్థాయికి మేము సరిపోతున్నాం మీరు ఇచ్చే సవాల్ ని మేము స్వీకరిస్తున్నాము స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ కి పార్లమెంట్ ఎలక్షన్ లో పట్టిన గతే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే గతి పడుతుంది అన్నారు. వరి వేస్తె ఉరే అని రైతులను భయపెట్టి తన ఫాం హౌస్ లో మాత్రం వరి పండించి రైతులను మోసం చేసారు తన ఫాం హౌస్ కు నీళ్ళ కోసం మల్లన్న సాగర్ పరిధి 14 గ్రామాల రైతులపై ఉక్కు పాదం మోపి అన్యాయంగా రైతుల భూములను అడ్డికి పావుసేరు డబ్బులు ఇచ్చి అన్యాయంగా రైతుల భూములను లాక్కొని వారి జీవితాలను చిన్నాభిన్నం చేసారు. 317 జి.ఓ. ను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. ఉద్యోగులకు 20 వ తేది వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని దిగజార్చారు. మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణా రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసారు బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి కుదించి బిసిలను మోసం చేసారుకాంగ్రెస్ పార్టీ హక్కు పత్రాలు ఇచ్చిన పోడు భూములను హరిత హారం పేరుతో లాక్కొని గిరిజనులపై దాడులకు పాల్పడ్డారు పదేళ్ళలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేక రైతాంగాన్ని మోసం చేసారు. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను అసంబద్ధంగా నిర్మించి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని గంగలో కలిపారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్లా నీళ్ళు ఇస్తానని చెప్పి వేల కోట్లు దోచుకున్నారు. ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు భూములను అక్రమంగా కాజేశారు. రైతు బంధు పేరుతో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఫంక్షన్ హాళ్లకు, ప్రైవేటు కాలేజీలకు ప్రజా సొమ్మును పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి....

## ఇప్ప చెట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది....

## అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం.... మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలోని ఇప్పపువ్వు చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇప్పపువ్వుతో చేసిన లడ్డు తిన్న ప్రతి ఒక్కరికి రక్తం పెరుగుతుందని, ఇలాంటి వ్యాధులు దరిశోకమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో విప్పు పువ్వులు సేకరిస్తున్న గుత్తి కోయ మహిళలు ఇప్పప్పు లడ్లను చేసి పంపిణీ చేయడం అర్శించదగ్గ విషయమని, ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిత్తు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పసుపు, కారం తయారు చేయడంలో ఆదివాసి మహిళలు నిమగ్నమయ్యారని అదే తరహాలో పలుచోట్ల నాణ్యత లోపించకుండా పలు రకాల వస్తువులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న టీచర్లు చిన్నపిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి ఆహారం అందజేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారి వేతనాలు పెంచడమే కాకుండా పదవీ విరమణ చేసే సమయంలో ఇచ్చే డబ్బులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో వారం రోజులలోగా 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆశ వర్కర్లు ఆరోగ్యం పట్లతీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలుపాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అందవలసిన పోషక పదార్థాలను అందించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆశా వర్కర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం వికలాంగులకు చెక్కులు పంపిణీ,తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లల పోషణ చూసేవారికి చెక్కులను, వికలాంగులకు సైకిళ్లను, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు, చిన్నపిల్లలకు భోజనం తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు వికలాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న
# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**-వేముల మహేందర్ గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,12(తెలంగాణ పత్రిక): పూలే జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేసి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు బీసీ సమాజం తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైద్రాబాదులోని నెక్లెస్ రోడ్ లో సామాజిక సంఘ సంస్కర్త, బీసీల ఐకాన్ మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమన్నారు. మొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని పెట్టకుండా బీసీలను అవమానించారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు హైద్రాబాదులో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీలు ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదన్నారు. కనీసం పూలేకు నివాళులర్పించలేదన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే పూలే విగ్రహా నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పు గాని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సచివాలయం..అసెంబ్లీ..నెక్లెస్ రోడ్ మధ్యలో పూలే విగ్రహం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప నిర్ణయం అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరిన విధంగా రెండు ఎకరాల పార్కులో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.

# ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం.....
# పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ 33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న
# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**-వేముల మహేందర్ గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,12 (తెలంగాణ పత్రిక): పూలే జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేసి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు బీసీ సమాజం తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైద్రాబాదులోని నెక్లెస్ రోడ్ లో సామాజిక సంఘ సంస్కర్త, బీసీల ఐకాన్ మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమన్నారు. మొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని పెట్టకుండా బీసీలను అవమానించారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు హైద్రాబాదులో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీలు ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదన్నారు. కనీసం పూలేకు నివాళులర్పించలేదన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే పూలే విగ్రహా నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పు గాని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సచివాలయం.. అసెంబ్లీ..నెక్లెస్ రోడ్ మధ్యలో పూలే విగ్రహం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప నిర్ణయం అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరిన విధంగా రెండు ఎకరాల పార్కులో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,12 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి పుష్ప గ్రాండ్ నందు జరిగిన భూపాలపల్లి మండలం, గొర్లవీడు గ్రామ వాస్తవ్యులు మోతుకురి సరోజన సమ్మయ్య కుమారుడి వివాహ వేడుకల్లో మరియు శాయంపేట మండలం,సాధనపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ జంగ సమ్మయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బి అర్ ఎస్ పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 12): దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య గారు 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సింగరేణి గార్డెనింగ్,నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల పని వేళల్లో మార్పులు. కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో లేని. సింగరేణి ఫారెస్ట్ విభాగంలో వివిధ పార్కుల్లో మరియు కొత్తగూడెం నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి నేపథ్యంలో ఏఐటీయూసి విజ్ఞప్తి మేరకు పనివేళలో మార్పులు చేసిన సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ. కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు విధినిర్వహణలో తీవ్ర అలసటకు గురి అవుతున్నారని వారికి ఉపశమనం కొరకు సింగరేణి ఫారెస్ట్ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల అభినందనలు తెలిపారు. అలాగే అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని, మరియు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు కొత్త సర్కులర్ ప్రకారం కనీస వేతనాలు,సీఎం పిఎఫ్,బ్యాంకు వేతనాలు వెంటనే అమలకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణకుమారి,శారద,లీల. రమా,జ్యోతి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి:చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం పెద్దఆరెపల్లి, ముంగిసపల్లి ఎస్సీ కాలనీ, రాంసాగర్, కొత్తపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర శనివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి చేపట్టారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని మర్చాలనే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.రాజ్యాంగం కాపాడుకోవాల్సిన భాధ్యత దేశ ప్రతి పౌరుని మీద ఉన్నదని రాజధాని చేసుకోవడానికి ప్రజలు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య, మండల అధ్యక్షుడు తప్పటి సుధాకర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపరిహారం చెల్లిస్తాం,ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం..మంత్రి సీతక్క.




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయగూడెంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి గుత్తి గూడెం లో పాఠశాలలో పిల్లలు, గుత్తి కోయ ప్రజలతో కలిసి సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని భుజించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సన్నం బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజులలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు లక్షల 57 వేల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఆదివాసి గుడాలలో ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండల తోగు గూడెం వాసులతో కలిసి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ , గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.

# ట్రెండింగ్ స్టార్ ఎదుగుతున్న చిన్నారి రిషి భార్గవ్ గరిడేపల్లి మండల వాసి

### పుష్ప గెటప్ తో క్రేజ్ పలు గెటప్స్ తో రీల్స్..




గరిడేపల్లి: ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)సమకాలీన యూత్ టాలెంట్కు హద్దులుండవు అన్నది మరోసారి నిరూపించాడు. చిన్నారి నటుడు నకిరికంటి రిషి భార్గవ్. గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన నకిరికంటి వీరబాబు, అఖిల దంపతుల కుమారుడైన రిషి చిన్నప్పటి నుంచే పలు రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహించేవాడు. వృత్తి రీత్యా రిషి తల్లిదండ్రులు సూర్యాపేటలోని రాజీవ్ నగర్ లో నివాసముండే స్థిరపడ్డారు. ప్రస్తుతం ఎనిమిదో తరగతిలో చదువుతున్న రిషి నటనలో చూపిస్తున్న ప్రతిభతో నెటిజన్లను ఆశ్చర్యపరుస్తున్నాడు. ప్రముఖ హీరోల గెటప్పు తాను స్వయంగా తయారుచేసుకుని, యాక్టింగ్లో ఒదిగిపోయే విధానం అందరినీ ఆకట్టుకుంటోంది. పుష్ప 2 చిత్రంలోని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గెటప్ను పాటించడంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రిషి, బలగం, విరుపాక్షి, కేజీఎఫ్, డాన్ వంటి హిట్ చిత్రాల్లోని పాత్రలను కూడా తనదైన శైలిలోమలిచాడు. ఇది ఆయన నటనపై ఉన్న మక్కువను, శ్రమను చాటిచెబుతోంది. ఒకవైపు చదువుని కొనసాగిస్తూనే, మరోవైపు యాక్టింగ్ పట్ల అభిరుచి కలిగి ఉన్న రిషి, తాను రూపొందించిన వీడియోలను ఇంస్టాగ్రామ్,యూట్యూబ్ లో పోస్ట్ చేస్తూ ముందుకు వస్తున్నాడు. వేదికగా తన టాలెంట్ను ప్రపం చూపించేందుకు పట్టుదలతో పని నెమ్మదిగా తనకంటూ ప్రత్యేక గ సంపాదించుకుంటున్నాడు. స్కూల్లో కూడా క్రమశిక్షణ, సృజనాత్మకతతో ఉపాధా!. ప్రశంసలు అందుకుంటున్నాడు. పుట్టిన రంగాపురంతో పాటు సూర్యాపేటలో ఇప్పుడు ప్రతి గల్లీలో వినిపిస్తోంది. ప్రతి వ్యక్తి "ఇతను భవిష్యత్తులో ఒక నటుడవుతాడు" అని అశాభావం చేస్తున్నారు. ఇక ముందు ముందు మరిని ఫిల్మ్, వెబ్ సిరీస్లు, చిన్న సినిమాల్లో అవ! రావచ్చు. పిల్లల టాలెంట్ ను గుర్తించి, ఆదరి కుటుంబసభ్యులు, స్నేహితులు ప్రోత్సాహం అభినందనీయం. ఓ చిన్నారి : నటనతోనే కాదు, తన కృషితో సరి ఎదుగుతూ. ప్రేరణగా నిలుస్తున్న రిషి మరిన్ని విజయాలు కోరి, అందరూ మ నిలవాల్సిన అవసరం ఉంది. రేపటి రోజు వెండితెరపై చూసే ఒక సత్తా ఉన్న నటుడి చిన్న ఆరంభం మాత్రమే అని చెప్ప తల్లిదండ్రులు ప్రోత్సాహంతో చిన్న వయ: డిజిటల్ ప్రపంచంలో అడుగుపెట్టిన ఈ నటుడు, భవిష్యత్లో ఒక గొప్ప ఆ ఎదగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబెద్కర్,జగ్జీవన్ రామ్,విగ్రహాలను ఆవిష్కరించి,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్,బడుగు బలహీన వర్గాల గొంతుక స్వాతంత్ర సమర యోధుడు ఉత్తమ పార్లమెంటరియంగా,ఉపప్రదనిగా,భారత దేశానికి సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను బొందుగుల గ్రామంలో ఇంత ఘనంగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగఫలాలు అందరికీ అందాలన్న మహనీయుల ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు.అట్టడుగు వర్గాలకు సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమన్నీ చేపట్టిందన్నారు.అదేవిధంగా ఓ బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన బంధువుల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు,తపాస్ పల్లి,రిజర్వాయర్ నుండి బొందుగుల గ్రామానికి నీళ్లు తీసుకొని వచ్చారని రాబోయే రోజుల్లో కూడా రాజపేట మండలంలోని మల్ల గూడెం చెరువు నుండి రాజపేట మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించి రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



సదాశివపేట, ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక) హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాడు లోపలి కోట హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలుతో అత్యంత వైభవంగా నిర్వహించారు, లోపలి కోట కులదైవం సభ్యులు ఆలయానికి పుష్పాలతో అలంకరన చేయడం జరిగింది. మరియు పప్పు,పానకం పులిహోర,వాటర్ బాటిల్,పంపిణీ చేయడం జరిగింది.శ్రీరామ భక్తుడైన ఆంజనేయుడు ధైర్యం, భక్తి, విశ్వాసం,సేవ తత్వానికి,ప్రతిరూపమని ప్రజలందరికీ ఆంజనేయుడు అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇ ఓ రుద్రప్ప, లోపలి కోట కులదైవ సభ్యులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకే మన బిఆర్ఎస్ పార్టీ... మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణరెడ్డి..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,12 (తెలంగాణ పత్రిక): ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భూపాలపల్లి మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. రేగొండ మండలం లోని రూపిరెడ్డిపల్లి, దమ్మన్నపేట గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు మన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి వేదికగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రేగొండ మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్ని సభ ను విజయవంతం చెయాలని, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా ప్రతి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగురవేసి ప్రతి ఒక్కరూ ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు పసుల రాజు మాజీ ఎమ్మెల్యే రమణరెడ్డి. సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో పల్లె దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 12 , (తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో ఎన్ హెచ్ ఎం నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. పల్లె దవాఖానా ప్రారంభం అనంతరం, ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక, వైద్య సదుపాయాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని పల్లె దవాఖానాలు నిర్మించేందుకు సీఎం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైద్యాధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బంధువుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నిరుపేద కుటుంబ తో కలసి భోజనం చేశారు.ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ లో ప్రజాప్రభత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.500 కె గ్యాస్,ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం లాంటి పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.



## వైభవంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12రాయికోడ్ మండల వ్యాప్తంగాహనుమాన్ జన్మోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా అర్చకులు వేదమంత్రోచ్చరణల తోఅంజనేయుడికి అభిషేకం చేసి, చెందనం పెట్టి, తమలపాకుల మాలలు,పూలదండలతో అలంకరించి, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, మహాహారతి ఇచ్చి భక్తులకుతీర్థ ప్రసాదా లను వితరణ చేశారు,మండలకేంద్రమైనరాయికోడ్ లో పిల్లలు,పెద్దలు,యువకులు, మహిళలు భగవంతుని నామస్మరణ చేస్తూ, వివిధ భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ పురవిధులగుండా శోభాయాత్ర ను వైభవోపేతంగా నిర్వహించారు,అనంతరం నిర్వాహకులు హనుమాన్ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించడం జరిగింది.

## డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని జయప్రదం చేయండి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. ,కారుకొండ రామవరం:: బహుజనులలో విద్యావంతుడు,ప్రముఖ లాయర్ మారపాక రమేష్ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కన్వీనర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఏప్రియల్ 14న జరుగు 134వ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని అధ్యధికంగా బి.సి.,యస్.సి.,యస్.టి. ,మైనార్టీ ప్రజలు పాలుగొని విజయవంతం చేయాలని,కోరుతూ కారుకొండ రామవారంలో కరపత్రాలు పంచుతూ,ఆహ్వాన పత్రికలు ఇచ్చి ఆహ్వానిస్తున్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,మోదుగు జోగా రావు,నరాల రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టంతో మైనారిటీ లకు తీరని నష్టం

### - నిరసన వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 12,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి వక్ఫ్ బోర్డు సవరణ చట్టం వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ భూములు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లిపోయే అవకాశం ఉందనీ, కేంద్రంలో బిజేపీ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన సంవత్సరానికీ కోటిఉద్యోగాలు ఇస్తా అని చెప్పి కనీసం 10 సంవత్సరాలు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదనీ, గ్యాస్ సిలిండర్ ధర పెంచి పేదల నడ్డి విచిరిందని, రైతులకు మద్దతు ధర ఇస్తానని చెప్పి నల్ల చట్టాలు తెచ్చి రైతులకు బీజేపీ, నరేంద్ర మోదీ పూర్తిగా అన్యాయం చేసారని గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ నాయకులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యుడు బట్టు దయానంద రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ, కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, చింత శ్రీను, కానుగుల రమణాకర్, హమాలి కార్మికులు మల్లేశం, బోల్లసాయిలు, మొట్ శీను, జోగు లక్ష్మణ్, సత్తయ్య, శంకరయ్య, రామచంద్ర, స్వామి, పిట్ల ఎల్లం, దాసరి రాజయ్య, మెతుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ,జయంతి సందర్భంగా, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,12 (తెలంగాణ పత్రిక): హనుమాన్ జయంతి సందర్భంగా భూపాలపల్లి మంజూర్నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి మరియు భక్తజనం కలిసి హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు. అనంతరం నామాల శంకరయ్య - అనిత భక్తులకు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6:00 గంటలకి నిర్వహించే సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.



# ఇంటర్ లో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

# ఖమ్మం లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని తీసుకురావాలనీ ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఏప్రిల్ 25బి27తేదీలో ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. శనివారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని భవనంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శీను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి మట్లాడుతూ. ఇంటర్లో సంస్కృతిని ద్వితీయ భాష తీసుకురావడానికి వెనుక తీసుకోవాలని,రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా వాటిలో సుమారు లక్షన్నరకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇప్పటి వరకు తెలుగు మరియు హిందీ ద్వితీయ భాషగా కొనసాగుతూన్నాయి. ఇప్పుడు సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల సరైన బోధనా సిబ్బంది లేక విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలలో 10 వ తరగతి వరకు తెలుగు తెలుగును తప్పనిసరి చేస్తూ 2018 లో చట్టం తీసుకువచ్చింది. దీని ద్వారా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సంస్కృతాన్ని నేర్చుకునే పరిస్థితి లేదు. ఇంటర్ లో సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. కావున ఇంటర్ బోర్డ్ సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే







నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ, అదేవిధంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతాయని,తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది. విద్యారంగంలో కార్పొరేటీకరణ,ప్రైవేటీ కేంద్రీకరణ,వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపిస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ,విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం- 2020 తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించాలని,జయప్రదం కోసం మేధావులు,ఉపాధ్యాయులు లో సహకరించాలని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేశం జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు శివాని,జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు జగన్,కార్తీక్, ఉదయ్,నేహాల్ పూజిత హిందూరాణి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ఎమ్మెల్సీ కవిత అనిచిత వ్యాఖ్యలు సరికాదు

### సరికొప్పుల నాగేశ్వరరావు.

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12ఇటీవల ఒక మీడియా ఛానల్ కి ఇంటర్వ్యూ ఇస్తూ ఎమ్మెల్సీ కవిత పవన్ కళ్యాణ్ ని సీరియస్ పొలిటిషన్ కాదని అన్ఫార్చునేట్ గా డిప్యూటీ సీఎం అయ్యారని అన్నారు, ఈ వ్యాఖ్యలపై జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు మండిపడుతున్నారు, ఆయనకున్న వందల కోట్ల ఆస్తిని వదిలేసుకొని, ఇప్పటికీ తెలుగు ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉంటూ ఆ స్టార్ డం వదులుకొని ప్రజల పట్ల సమాజం పట్ల దేశం పట్ల ఇష్టంతోటి జనసేన పార్టీ స్థాపించి పది సంవత్సరాలుగా కష్టపడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికలలో 100% విజయాన్ని అందుకొని, ఈ కూటమి ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి రోడ్ల నిర్మాణాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ మూలకి వెళ్ళిన ప్రజలనీరాజనాలను అందుకుంటున్న వ్యక్తిని ఎమ్మెల్సీ కవిత ఇలాంటి వాఖ్యలు చేయడం హాస్యాస్పదం గా ఉంది, స్కామ్ లు స్కీం లలోఉంటూ జైలుకు వెళ్లే సీరియస్ పాలిటిక్స్ అయితే పవన్ కళ్యాణ్ చేయరు, వెళ్ళటం సీరియస్ పొలిటిషన్ అనుకునేటట్టయితే అలాంటి రాజకీయాలు పవన్ కళ్యాణ్ చేయరుతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కూతురుగా మీ పై ఉన్న గౌరవాన్ని ఈ ఒక్క మాట తోటి యావత్ తెలంగాణ జనసైనికులు మరియు పవన్



కళ్యాణ్ అభిమానులు మనసుల్లో చెడును మూట కట్టుకున్నారు మీరు మీరు ఇప్పటికైనా ఈ వాక్యాలు ఉపసంహరించుకోవాలని తెలంగాణ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు,. కొమ్మరాజు శ్రీను. దాసరి వాసు నాయుడు. వెంకట్ . సాయి చరణ్. మచ్చ పవన్ కళ్యాణ్. రాకేష్ నాయుడు. అంజి. వెంకన్న. బాలు జన సైనికులు పాల్గొన్నారు ?.

## మద్దినేని స్వర్ణకుమారి కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 12): ఖమ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి తోటి కోడలు కొల్లు కళావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కళావతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైజాక్ ట్యాంకర్ లో మంటలు- పరిగెత్తిన కూలీలు



అనంతగిరి,ఏప్రిల్12(తెలంగాణ పత్రిక):-సూర్యపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో సిసి రోడ్డు పనులు చేస్తుండగా హైజాక్ మిషన్ ట్యాంకర్ లో వైర్లు ఫెయిల్ కావడంతో మంటలు చెలరేగాయి.

అనంతగిరి మండల కేంద్రంలో నుండి చనుపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులలో భాగంగా గ్రామాల ముఖద్వరాల వద్ద కొంతమేర సిసి రోడ్డు లు ను నిర్మిస్తున్నారు. దానిలో భాగంగానే పాలవరం గ్రామముఖ ద్వారం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సిసి రోడ్డు పనులను గత వారం రోజులుగా చేపడుతున్నారు. శనివారం సైతం పనులు చేస్తున్న సమయంలో హైజాక్ ట్యాంకర్ (సిమెంట్ కంకర కలిపే మిషన్) విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మిషన్ లోనే ట్యాంకర్కు అంటుకొని ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లుగా తెలుస్తుంది. దీంతో పనిచేస్తున్న కూలీలు ఒకసారిగా పరుగులు పెట్టారు. పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండడంతో అప్పటికప్పుడు విద్యార్థులను అక్కడి నుంచి బయటకు తరలించారు. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించిన రావడం ఆలస్యం కావడంతో గ్రామస్తులు బిందెల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జగరలేదు.

## మద్దిశెట్టి అజయ్ బాబు విడుదలకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.



సత్తుపల్లి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)ఇటీవల అరెస్టు అయిన ప్రముఖ పాస్టర్. సీఎండిఎఫ్ వ్యవస్థాపకులు మద్దిశెట్టి అజయ్ బాబు విడుదల అవ్వడం జరిగింది. వారు పూర్తిగా క్షేమంగా ఉన్నారు. ఎవరూ కూడా ఆందోళన చందవలసిన అవసరం లేదు. మద్దిశెట్టి అజయ్ బాబు బెయిల్ పై విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మద్దిశెట్టి అజయ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర : కాంతయ్య

అనంతగిరి,ఏప్రిల్12(తెలంగాణపత్రిక):- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య తెలిపారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గొవ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం రైతాంగ, వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్‌లోనూ నిధుల కోత విధించి మెల్లిమెల్లిగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు తప్పనిసరిగా రూ.307 చెల్లించాలని చట్టం చేసిందని, కాగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా రూ.200 మాత్రమే చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉపాధి పనికి రూ.350 తప్పనిసరిగా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, కొలతలతో సంబంధం లేకుండా రూ.700 వేతనం ఇవ్వాలన్న డిమాండ్‌ను పరిశీలించాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు అందడం లేదన్నారు. మంచినీళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, పనిముట్లు, మెడికల్




కిట్, టెంట్లు వంటి సౌకర్యాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన పేర్కొన్నారు. మహాసభకు రెమిడాల రాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, మండవ వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, చి%శీ%త్రియాల రవి, నీలం నాగభద్రం, బత్తిని గౌడ్, వీరబాబు, లాల్‌సాబ్, నూకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెనుబల్లి లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం




పెనుబల్లి ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) ఏఐసీసీ పిలుపు మేరకు పెనుబల్లి మండలం. నాయకులగూడెం. బయన్నగూడెం. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మత విద్వేష పార్టీలను ముఖ్యంగా దేశ స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీజీని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కాలరాస్తున్న తరుణం నేటి సమాజంలో మనమందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ గ్రామాన గడపగడపకు దేశ గొప్పతనం మహనీయుల త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు, ప్రజల్లోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# ప్రకృతికి జీవం పోసిన రామయ్య మరణం పచ్చదనానికి తీరనిలోటు

### - ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,రామయ్య మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది,- రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్

కల్లూరు ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)పచ్చదనానికి నిలువెత్తు రూపం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణ వార్త విని తీవ్రత దిగ్భ్రాం తికి గురయ్యామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. వనజీవి రామయ్య మరణం పచ్చని ప్రకృతికి తీరనిలోటని పచ్చదనం పర్యావరణ పరిరక్షణ ఆయన ఊపిరిగా జీవించారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన తాపత్రయం పల్లెలు పట్టణాలు రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య మరణం ఉన్న వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ తెలిపారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**- అధిక సంఖ్యలో తరలివచ్చిన హనుమాన్ స్వాములు.**
**- నేడు అగ్రహారం లో వైభవంగా జరగనున్న చిన్న జయంతి వేడుకలు.**

వేములవాడ,ఏప్రిల్,12, తెలంగాణ పత్రిక.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలధారణ స్వాములు నేడు మాల విరమణ చేయనున్నారు. వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గల హనుమాన్ ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ఆలయంలో డోలు సన్నాయిలు భజవాయింత్రులు మధ్య పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజ



కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్, ఏప్రిల్,12, తెలంగాణ పత్రిక.వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటి సభ్యులు,అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారం అంజన్నను దర్శించుకున్న ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, ఏప్రిల్,12, తెలంగాణ పత్రిక.వేములవాడ నియోజకవర్గంలోని, వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ జోడాంజనేయ స్వామి వారి ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి. వారి వెంట నీలం శేఖర్, ముత్త మహేష్, భాస్కర్ రావు,శ్రీనివాస్, కొమ్మనబోయిన అభిమన్యు, మంద అనిల్, గోనెల సతీష్ గౌడ్, కచ్చకాయల మహేష్,శేఖర్, కట్ట ప్రవీణ్ గౌడ్, వెంకట్ సాయి, భగవాన్,అక్షయ్,అరవింద్,అఖిల్ తదితరులు ఉన్నారు.



# హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

వేములవాడ రూరల్, ఏప్రిల్,12, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ఈరోజు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ హనుమాన్ స్వాములు ఇట్టి కార్యక్రమంలో స్వాములు మరియు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఇట్టి అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామివారి అన్నదానం తీర్థ ప్రసాదాలు స్వీకరించారుఅలాగే ఇట్టి అన్నదాన కార్యక్రమానికి సేవ చేస్తున్న



మహిళలకు హనుమాన్ భక్తులకు మల్లారం హనుమాన్ దేవస్థానం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.


# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేసిన కలెక్టర్

ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ రోజు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన చేశారు. మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ముందు తర తరాలకు ప్రేరణగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనల క్రమం గా ఏర్పాటు చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలువాలని మొక్కి, మొక్కు తీర్చుకున్న కుసా వినోద్

వెల్గటూర్ ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన కుసా వినోద్ గత ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలువాలని, గెలుస్తే 11రోజులు హనుమాన్ దీక్ష తీసుకొని, అదేవిదంగా కిషన్ రావుపేట నుండి కొండగట్టు వరకు పాదయాత్ర సుమారు 70 కిలోమీటర్లు కాలి నడకన వెళ్తానని మొక్కున్నాడు ఆ మొక్కుఈరోజు తీర్చున్నాడు. ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మాపై, మా అన్న లక్ష్మణ్ కుమార్ పై ఉండాలని కోరుకుంటున్నాడు. వినోద్ ను కాంగ్రెస్ నాయకులు, పలువురు అభినందించారు.



# పెద్దమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికను అందుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్

ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈరోజు హనుమాన్ జయంతి పురస్కరించుకొని ధరూర్ క్యాంపు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.అనంతరం హన్మాజీపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికను



అందజేసిన హన్మాజీపేట మాజీ సర్పంచ్ దామోదర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రవీణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు బావు రాకేష్ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 12 వీణవంక మండలం వల్బాపూర్ గ్రామం చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బావు రాకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం వీణవంకలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి,యువ నాయకులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**- అధిక సంఖ్యలో తరలివచ్చిన హనుమాన్ స్వాములు.**

గొల్లపల్లి,ఏప్రిల్,12,(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలధారణ స్వాములు నేడు మాల విరమణచేయనున్నారు గొల్లపల్లి పట్టణంలోని శ్రీ భక్త ఆంజనేయ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి, బెస్తపల్లి, మంగళ్లి కుంట, ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో చిన్న జయంతి అర్చకులు పండితులు తీరనహరి సత్యనారాయణ హనుమాన్ ఆలయంలో డోలు సన్నాయిలు మేలతాళాలు భాజా భజంత్రులు తో ఆంజనేయ స్వామికి పంచామృతాలు మినపప్పు గారెలు తెల్లజిల్లేడు పూలతో మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని





ప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష పరులు మహిళలు యువకులు పాల్గొన్నారు

# చిన్నపిల్లోడిని చితకబాదిన ఉపాధ్యాయుడు

**- చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాథమిక పాఠశాలలో మంద రమేష్ జ్యోతిల కుమారుడు లావన్ సాయి ఒకటో తరగతి చదువుతున్నడు కొత్తపెల్లి గ్రామానికి చెందిన దేవరాజు అనే ఉపాధ్యాయుడు చిన్న పిల్లవాడు అని కూడా చూడకుండా చితక బాదాడు ఇట్టి ఘటనపై తల్లిదండ్రులు ఇంత చిన్న పిల్లవాడిని చితక బాధడానికి గల కారణాలను తమకు తెలపాలని సంబంధిత ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రిన్సిపల్ ని కోరారు ఇట్టి విషయంపై ఎంఈఓ గంగారాం ను



వివరణ కోరగా, పిల్లవాణ్ణి కొట్టింది వాస్తవమేనని దీనిపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# అధికారుల నిర్లక్ష్యానికి ప్రమాదాల ఆనవాళ్లు తీరు మార్చుకోని అధికారులు..

**- పొలంలోకి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్... విరిగి ట్రాక్టర్ పై పడ్డ విద్యుత్ స్తంభం..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 12.వీణవంక మండలంలోని చల్లూర్ మానేరు ప్రాంతం నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తుండగా, శనివారం ఉదయం చల్లూరు గ్రామానికి చెందిన కుంచం మహేష్ అతని ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి తీసుకెళ్లగా, ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ పై పడింది. మండలంలోని ఇసుక ట్రాక్టర్ అక్రమ రవాణా అధికారుల నిర్లక్ష్యానికి.. ప్రమాదాల ఆనవాళ్లు కనబడుతున్న.. అధికారులు తీరు మార్చుకోవడం లేదని, ఈ ప్రమాదాలకు బాధ్యులు ఎవరంటూ.. మండల ప్రజలు తీవ్రంగా



మండిపడుతూ... ఇసుక రవాణా మండల అధికారుల పర్యవేక్షణలో ఉండాలని, ప్రకృతి వనరుల పరిరక్షణకు మైనింగ్ అధికారులు ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# 30 ఏళ్లుగా అలుపెరుగని బాటసారి.. కాలి నడకతోనే ప్రయాణం.. పోస్టు కార్డులను గమ్యం చేర్చడమే తన వృత్తి

**- వల్బాపూర్ గ్రామవాసి పోస్ట్ మెన్ రత్నయ్య...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 12.ఈనాటి అధునాతన ప్రపంచంలో గాలి కంటే వేగంగా పరుగులు తీసే, ఎయిర్ బస్సులు, ట్రైన్లు, బైకు పై ప్రయాణం చేస్తున్న కలికాల ప్రపంచంలో.. జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాన్ గా 30 సంవత్సరాలుగా కాలి నడకతో ప్రయాణం చేస్తూ .. అలుపెరగని బాటసారిగా.. పోస్టు కార్డులను గమ్యం చేస్తున్న రత్నయ్యకు సలాం చేయాల్సిందే... వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి రత్నయ్య 30 సంవత్సరాలుగా జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ పరిధిలోని మాచినపల్లి, రంగమ్మపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లో పోస్ట్ మెన్ గా సేవలందిస్తూ.. కాలంతో పని లేకుండా, చలి కాలమైన, వర్షాకాలమైన, ఎండాకాలమైన కాలి నడకతోనే ప్రయాణం చేస్తూ.. ఉదయము 9 గంటలకు కార్డులు తీసుకుని.. గ్రామ గ్రామాన తిరుగుతూ.. 11 గంటల వరకు కార్డులు పంచుతూ.. వల్బాపూర్ తన ఇంటి లో మధ్యాహ్నం భోజనం చేసి, తిరిగి జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ కు గ్రామాల నుండి మిగతా ఉత్తరాలను తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కనీసం ఎవరిని వాహనాన్ని సహాయం అడగకుండా , ఒంటరిగా కాలి నడకతో ప్రయాణం చేయడం మహా



అద్భుతం అని, వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు తను పోస్ట్ మెన్ గా అందిస్తున్న సేవలను అభినందిస్తున్నారు.

# ఏప్రిల్ 14 నుంచి తెలంగాణ భూ భారతి..!!

## దశల వారీగా అమలు చేయనున్న ప్రభుత్వం




**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 12, హైదరాబాద్:** కొత్త భూ భారతి చట్టం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి అమల్లోకి రానున్నది. ఈమేరకు తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్ చేశారు అధికారులు.సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రొవిజన్స్‌తో కొత్త పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. శిల్ప కళావేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్ ఆదేశించారు.

కొత్త భూ భారతి చట్టం ఒకేసారి అమల్లోకి రావడం లేదు. ఫేజ్ల వారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. మొదటి ఫేజ్ ను ప్రారంభించేందుకు అటు రెవెన్యూ, ఇటు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ధరణిలో 33కు పైగా మాడ్యూల్స్ ఉండగా, భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్‌తో సమస్యలను సులభంగా పరిష్కరించేలా కొత్త వెబ్సైట్ రూపొందించింది. దీంతో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండానే అప్లికేషన్లు పెట్టుకునే అవకాశం లభించనున్నది. ధరణి పోర్టల్ స్లోగా ఉండటంతో పాటు యూజర్ ఫ్రెండ్లీగా లేదు. దీంతో యూజర్ ఫ్రెండ్లీ భూ భారతిని తీసుకురావడమే కాకుండా.. వెబ్ పోర్టల్ స్పీడ్ను పెంచారు. ఇక అప్పీళ్ల వ్యవస్థ కూడా అందుబాటులోకి రానున్నది. భూ భారతి చట్టంలో తహసీల్దార్, ఆర్‌డీఓ, కలెక్టర్ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ఉంది. ధరణిలో ఏం రిజెక్ట్ చేసినా కోర్టులపై ఆధారపడాల్సి వచ్చేది. భూ భారతిలో జిల్లా స్థాయిలోనే అప్పీల్ వ్యవస్థ పెట్టారు.

దీంతో రైతులకు సమయం, ఖర్చు ఆదా కానున్నది. గతేడాది డిసెంబర్లో అసెం బ్లీ, కౌన్సిల్లో భూ భారతి బిల్లుకు ఆమోదం లభించింది. గవర్నర్ జనవరి 3వ తేదీన ఆమోదించగా, జనవరి 20వ తేదీన ప్రభుత్వ గెజిట్‌నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. భూ భారతి పోర్టల్, భూధార్ విధానం, కొత్త పహాణీ వ్యవస్థతో రైతుల సమస్యలు పరిష్కారమై, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రానున్నాయి.

**డౌట్స్ క్లియర్ చేసుకునేందుకు చాట్బాట్**

భూ భారతి పోర్టల్లో ఒక చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీంతో పాటు ఒక ప్రత్యేక యాప్ను కూడా తీసుకురావాలని, ఇందులో ఎం వ్యాలెట్ మాదిరి ప్రతి రైతు వారికి సంబంధించిన వివరాలను టెంపరరీ భూధార్ నంబర్తో కలిగి ఉండేలా తీసుకువస్తున్నారు. ఇక చాట్బాట్లో భూ భారతి పోర్టల్లో ఏదైనా డౌట్ క్లియర్ చేసుకోవాలన్నా చాట్ బాట్ ఉపయోగపడనుంది.

ఏ సమస్యకు ఏ అప్లికేషన్ పెట్టుకోవాలి? ఎలాంటి డాక్యుమెంట్లు అవస రమో కూడా చెప్పనున్నది. చాట్‌బాట్ భూ భారతి చట్టం ప్రయోజనా లను, హక్కులను సరళంగా వివరిస్తూ, రైతులను చైతన్యం చేయనున్నది. చాట్‌బాట్ తో రైతులతో పాటు ప్రభుత్వానికి కూడా ఎన్నో ప్రయోజనాలు అందనున్నాయి. తహసీల్దార్, ఆర్‌డీవో కార్యాలయాల్లో సమాచారం కోసం వచ్చే రైతుల రద్దీ తగ్గుతుంది.

అధికారుల వర్క్‌లోడ్ తగ్గి, వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయి. పైగా, పోర్టల్ సాంకేతిక సమస్యలను చాట్‌బాట్ గుర్తించి, అధికారులకు నివేదిస్తూ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

# కాంగ్రెస్ లో ఈగిల్ గ్రూప్



న్యూఢిల్లీ, ,: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఈగిల్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. 8 మంది ముఖ్య నాయకులు, నిపుణులతో కూడిన ఈ గ్రూపులో అజయ్ మాకెన్, దిగ్విజయ్ సింగ్, అభిషేక్ సింఘ్వీ, పవన్ ఖేడాతో సహా పలువురు ముఖ్య నేతలను కాంగ్రెస్ చేర్చుకుంది. పార్టీకి చెందిన ఈగల్ బృందం మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై పోస్ట్‌మార్టమ్ చేసి సవివరమైన నివేదికను సిద్ధం చేసి పార్టీ హైకమాండ్‌కు సమర్పించనుంది. భారత ఎన్నికల సంఘం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు తక్షణమే అమల్లోకి వచ్చేలా నాయకులు, నిపుణులతో కూడిన సాధికారిక కార్యవర్గాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఏర్పాటు చేశారని పార్టీ జారీ చేసిన లేఖలో పేర్కొంది. ఈ కమిటీ మొదట మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలను గుర్తించనుంది. వీలైనంత త్వరగా హైకమాండ్‌కు సమగ్ర నివేదికను సమర్పించనుంది. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో గతంలో జరిగిన ఎన్నికలను కూడా ఈగిల్ విశ్లేషించి రానున్న ఎన్నికలను, దేశంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను చురుగ్గా పర్యవేక్షించి నివేదికలు సిద్ధం చేసి హైకమాండ్‌కు పంపనుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు కూడా చేశారు. దీనిపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది.

**ఈ 8 మందికి గ్రూప్‌లో చోటు:** అజయ్ మాకెన్, దిగ్విజయ్ సింగ్, అభిషేక్ సింఘ్వీ, ప్రవీణ్ చక్రవర్తి, పవన్ ఖేడా, గుర్దీప్ సింగ్ సప్పల్, నితిన్ రౌత్, చల్లా వంశీ చంద్ రెడ్డి గతేడాది చివర్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఒకవైపు బీజేపీ, షిండే గ్రూపునకు చెందిన శివసేన, అజిత్ పవార్ గ్రూపునకు చెందిన ఎన్సీపీతో కూడిన అధికార కూటమి ఉంది. మరో వైపు మహావికాస్ అఘాడి బరిలో నిలిచింది. ఇందులో కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ కు చెందిన ఔఅఖ ఉన్నాయి. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడం, దాని మిత్రపక్షాలు ఎన్నికల్లో విజయం సాధించడంతో గెలుపుపై ఆశలు పెట్టుకున్న ప్రత్యర్థులు షాక్‌కు గురయ్యారు. ఎన్నికల తర్వాత ప్రతిపక్షాలన్నీ 50 సీట్ల మార్కును కూడా చేరుకోలేకపోయాయి. చాలా స్థానాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని గతంలో కాంగ్రెస్ కూడా ఈవీఎంలపై ప్రశ్నలు సంధించింది. అయితే ఈ ఆరోపణలన్నింటిపై ఎన్నికల సంఘం ఒక్కొక్కటిగా స్పందిస్తూ.. పార్టీకి సలహాలు కూడా ఇచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. న ఓటింగ్, ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడికానున్నాయి. అందుకే ఫలితాలకు ముందే పార్టీ ఈగిల్ గ్రూప్‌ని ఏర్పాటు చేసింది.

# పైన పటారం... లోన లొటారం?

హైదరాబాద్: బీఆర్ఎస్.. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ప్రతిపక్షానికి పరిమితం చేశారు. అధికారం అనుభవించినంతకాలం కలిసి ఉన్న నేతలు ఇప్పుడు ఎవరికి వారు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. బావా, బావ మరుదులు అయిన హరీశ్‌రావు, కేటీఆర్ మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. కవిత తనదారి తాను చూసుకుంటోంది. తెలంగాణ ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. ఆ పార్టీ కూడా ఆ సెంటిమెంటునే అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నాయి. కష్టం వచ్చిన ప్రతీసారి ఆ పార్టీ నేతలకు జై తెలంగాణ నినాదం గుర్తొస్తుంది. ఇక ఎంత సెంటుమెంటు రాజకీయాలు చేసినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి పరాభవం తప్పలేదు. ఓటమికి అనేక కారాణాలు ఉన్నాయి. అధికారంలో ఉన్ననన్ని రోజులు అందరూ కేసీఆర్ మాటకు కట్టుబడి పనిచేశారు. కాదు చేసినట్లు నటించారు. అధికారం పోగానే ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇప్పుడు పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు మధ్య కూడా పొసగడం లేదని తెలుస్తోంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమ య్యారు. ఇక కవిత తన సొంత జిల్లా నిజామాబాద్ రాజకీయాలపై దృష్టి పెడుతున్నారు. ఈ తరుణంలో కేటీఆర్, హరీశ్‌రావు ఎవరికి వారు అన్నట్లుగా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ కేడర్‌లో అయోమయం నెలకొంది. కేడర్ మద్దతు కోసం ఒకరిని మించి ఒకరు రాజకీయం చేస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో పోటీపోటీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీలో కొత్త చర్చకు దారితీశారుఅధికారం కోల్పయి డీలా పడిన కారు పార్టీకి మరమ్మతులు చేయాల్సిన గులాబీ అధినేత కేసీఆర్.. పట్టించుకోవడం మానేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ఆయన.. ఓడించిన ప్రజలతో మాకేం పని అన్నట్లు దూరంగా ఉంటున్నారు. అడపాదడపా ఫాంహౌస్‌కు తనను కలిసేందుకు వచ్చేవారితో మీటింగ్‌లు పెడుతూ టైంపాస్ చేస్తున్నారు. ఇక అసెంబ్లీలో బీఆర్ఎస్ బరువు, బాధ్యతలు మోస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు ఇప్పుడు పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ క్యాడర్‌ను తమవైపు తిప్పుకోవడానికి పోటీ పడుతున్నారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక కార్యకర్తలు సతమతమవుతున్నారు. పదవీకాలం ముగిసిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఇటీవల గులాబీ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ హాజరవుతారని అంతా భావించారు. తీరా చూస్తే కేటీఆర్ ఒక్కరే వచ్చారు. తాజాగా అంబేద్కర్ విగ్రహాలను వేర్వేరుగా ఇద్దరూ ఒకేరోజు ఆవిష్కరించడం చర్చనీయాంశమైంది. సిద్దిపేట జిల్లా రంగదాంపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని హరీశ్‌రావు ఆవిష్కరించారు.

# భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు



భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 12 (తెలంగాణపత్రిక) 12.04.2025 ఉదయం 9:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో యుపి 82ఏటి 9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3,63,68,000/- రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడమైనది. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శివమ్ గుప్తా, 40 సంలు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, .జగదీష్పుర, బోదలా పిఎస్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను వ్యక్తి శనివారం రోజు పట్టుబడిన లార్ డ్రైవర్ భూరి సింగ్ తండ్రి. డాక్ సింగ్, 38సం:లు, నాగుల బుద్ధ గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ మరియు రవి కుమార్, 5/0.కమల్ సింగ్, 33సం. లు, భోగీపురం గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను ఇద్దరు వ్యక్తులకు 08.04.2025 నాడు నగదును ఇచ్చి ఏఎస్ఆర్ జిల్లా, చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ అటవీ ప్రాంతంలో నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపినాడు. 10.04.2025 తేదీన వీరిరువురు తులసిపాక చేరుకుని అక్కడ ఏడుగురి వద్ద నుండి 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్ కు మరియు ట్రక్ నకు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాయర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో కొత్తగూడెం వన్టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకోవడం జరిగింది. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన లారీను మరియు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది. పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల వివరాలు ఏ 1). భూరి సింగ్ 5/0.డాక్ సింగ్, 38 సం, నాగుల బుద్ధి గ్రామం, మల్ పురా పి ఎస్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ ఏ 2).రవి కుమార్, 5/0. కమల్ సింగ్, 33 సం, టోగిపురం గ్రామం, షాగంగా పిఎస్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్.కొనుగోలు చేసిన వ్యక్తి ఏ 31 శివమ్ గుప్తా, జగదిష్పుర, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్.

**అమ్మిన వ్యక్తుల వివరాలు:** ఏ 4).కొర్రా సీతా రాములు, ఏ5) వంతాల విశ్వనాద్, ఏ6) వంతాల బాబూరావు ఏ 7). కిలో చిన్నారావు,ఏ 8). కిలో సాయి బాబు,ఏ 9). కిలోశంకర్ రావు, ఏ -10). బద్ర శనివారం పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులను ఖ్యాడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం 1 టౌన్ సిఐ కరుణాకర్, ఎస్సై విజయ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# చల్లటి బీరులో చెత్త..!



కరీంనగర్ : కూల్ కూల్ బీరు అందుకున్నాడు. ఫ్రెండ్స్ తో కూర్చున్నాడు. సినిమా స్టైల్ లో బీరు సీసా ఓపెన్ చేశాడు. ఇంకేముంది అతని నాలుక రపరపమంది. ఒక చుక్క గొంతులో వేసుకున్నాడు. ఏదో టేస్ట్ తేడాగా ఉండడంతో, మళ్లీ సీసాలో చూశాడు, ఇంకేముంది పరుగుపరుగున వైన్స్ షాప్ వద్దకు చేరుకున్నాడు. పాపం అంతలోనే ఏం జరిగిందని అనుకుంటున్నారా.. అయితే ఈ కథనం చదవాల్సిందే.ఓ యువకుడు ఆశగా బీరు సీసా కొనుగోలు చేసి చివరకు ఖంగుతిని, ఏకంగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసేవరకు వెళ్లాడు. అంతలా ఆ బీరు ప్రియుడికి కోపం రావడానికి పెద్ద కారణమే ఉంది. అయితే సదరు వైన్స్ షాపు యజమాని ఇచ్చిన సమాధానంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు ఫిర్యాదు వరకు వెళ్లాడు. ఎట్టకేలకు అధికారులు కూడ ఆ బీరులోని కాస్త సేకరించి శాంపిల్స్ కు పంపించేందుకు సిద్దమవుతున్నారుపెద్దపల్లి జిల్లా రంగం పల్లి లోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లో శ్రీనివాస్ అనే యువకుడు బీరు కొనుగోలు చేశాడు. స్నేహితులతో కలిసి తాగేందుకు సిద్ధమయ్యాడు. అంతలోనే బీరు లో ఉన్న చెత్తను గమనించి షాక్ కు గురయ్యాడు. అప్పటికే కొంత బీరు తాగిన యువకుడు స్థానిక వైన్స్ షాపు నిర్వాహకులను నిలదీశాడు. తమకు సంబంధం లేదని యాజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దీంతో శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. షాంపిల్ సేకరించి ల్యాబ్ పంపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో తరుచూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు కోకొల్లలు వస్తున్నాయని బీరు ప్రియులు ఆరోపిస్తున్నారు. మరి తయారీలో తేడా జరుగుతోందా? లేక మరెక్కడైనా తప్పు జరుగుతుందా అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది.

# ఫ్రస్టేషన్‌లో మావోయిస్టులు?



వరంగల్: గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితి లోకి వెళ్లిపోయారు. ఆ ఫ్రస్ట్రేషన్ గత కొన్ని నెలలుగా సామాన్యులపై తీర్చుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతున్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మడ్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మడ్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుద్ధాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వనికి పోతున్నాయి. వరుస ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు

# నాక్ అక్రిడేటెడ్ కోసం తప్పు దారులు!

హైదరాబాద్: గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తం గా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ం++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు. నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు. గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, 37లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి. నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేం దుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారం అంజన్న నూ దర్శించుకున్న ప్రభుత్వ విప్




వేములవాడ అర్బన్, ఏప్రిల్, 12, తెలంగాణ పత్రిక.వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి అంజనేయ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కు అర్చకులు స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

# 17వ డివిజన్లోబస్తీ మే చలో కార్యక్రమం



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12: కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ వికలాంగుల కాలనీ కమ్యూనిటీ హాల్ లో 363 బూత్ అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ అధ్యక్షతన బూత్ సమావేశము జరిగింది. అనంతరము రచ్చబండ కార్యక్రమములో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీగా ఆరు ఏప్రిల్ 1980లో ఏర్పడడానికి ముందు దేశంలో , పరిపాలన,పార్టీల పరిస్థితి, బిజెపి ఏర్పడ్డ తర్వాత భారత ప్రధానిగ అటల్ బిహారీ వాజ్ పేయ్, నరేంద్రమోడీ గారి నాయకత్వంలో 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పరిష్కారంగాని జాటిలమైన సమస్యలను పరిష్కరించాలరని,దేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. రచ్చబండ కార్యక్రమంలో కార్యక్రమ ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు బండ రాకేష్, శీతల రమేష్ చంద్ర, చంద్రగిరి వేణు, బొంగోని పరశు రాములు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అంజన్న జయంతి ఆలయలలో ప్రత్యేక పూజలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలోనీ అంజన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు మండల కేంద్రంలో కోరిన వారికి కోరికలు తీర్చే ఆలయంగా పేరుగాంచిన రావిచెట్టు అంజన్న స్వామి దేవాలయంలో జయంతి రోజు పురస్కరించుకొని ఆలయ అర్చకులు రాచర్ల పార్ధసారధి శర్మతో పాటు హనుమాన్ మాలాధారణ స్వాములతో కలిసి తెలంగాణ పత్రిక రిపోర్టర్ సిరిపురం అంజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు హనుమాన్ మాలధారణ స్వాములు నేడు మాల విరమణకు వెళ్లానున్నారు ఉదయం నుండే అంజన్న స్వామి ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామివారికి పండ్లు పలాలు కొబ్బరికాయలు



నైవేద్యాలతో అంజన్న స్వామిని భక్తులు దర్శించుకుంటూ వారు కోరికలు నెరవేర్చాలని వేడుకున్నారు

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ దర్శించుకున్న హనుమాన్ స్వాములు, భక్తులు




వేములవాడ,ఏప్రిల్,12, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి యొక్క క్షేత్రంలా ఈరోజు హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని స్వామివారి యొక్క అనుబంధ ఆలయాలు అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయంలో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామికి చందనం మరియు పూలతో అలంకరించి మహాభిషేకం అలాగే పుణ్యవచనం , మరియు వేద పండితులతో పూజలు నిర్వహించారు. అలాగే రాజన్న ఆలయంలో స్వాములతో భక్తులతో రద్దీ నెలకొంది. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ముందుగా స్వాములు, భక్తులు ధర్మ గుండంలో స్థానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఈరోజు చిన్న జయంతి సందర్భంగా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ కి వెళ్లే హనుమాన్ స్వాములు వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని వెళ్తారు ఇది ఆనవాయితీగా వస్తున్న ఆచారం.

# రాజస్థాన్ హెూల్ సెల్ మొబైల్ వ్యాపారులపై ఫిర్యాదు



కరీంనగర్ ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) :కరీంనగర్ కేంద్రం లోని మొబైల్ టెక్నిషియన్స్, అక్సేసరీస్, రిటైల్ వ్యాపారులు కలిసి సిపిఎం ఆధ్వర్యంలో రాజస్థాన్ వ్యాపారుల పైన కాపీరైట్ ఆర్ట్ కేసును ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాస్థాని మార్వాడ్ హెూల్సెల్ వారితో 2019 లో అందరి పెద్దల సమక్షములో లోకల్ వ్యాపారులు అయినా మేము రిటైల్ వ్యాపారం చేస్తాము అని, రాజస్థాని వారు హెల్సెల్ వ్యాపారం మాత్రమే చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నాము. కాని కొద్దిరోజుల తరువాత నుండి ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించి యదేచ్ఛగా రిటైల్ వ్యాపారం, రిపేర్లు చేస్తున్నారు. హెూల్సెల్ లో తక్కువ నాణ్యత కలిగిన కాపీ వస్తువులు తీసుకు వచ్చి వ్యాపారం చేస్తున్నారు అని తెలిపారు. వీరికి ఎన్నిసార్లు చెప్పిన మా మాటను పెడచెవిన పెట్టి మరియు మా మాపై బెదిరింపులకు గురిచేస్తు యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. లోకల్ గా ఉన్న 300 మంది చిరు వ్యాపారస్తుల పొట్టకొడుతూ మాకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారు అని తెలిపారు.

# 'హైడ్రో'తో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన

రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర 'ఏజెన్సీ' ప్రాంతాలలో–రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నించడం దారుణం.పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం

హుజురాబాద్ ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) ఇల్లంతకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రంలో 12 వ నెల చివరి పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీరామ సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడం జరిగింది.అనంతరం అన్నపూర్ణ సేవా సంస్థ వారు మాట్లాడుతూ.. సత్యనారాయణ వ్రతం నోముకున్న భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇల్లంతకుంట సీతారామచంద్ర దేవస్థానానికి వచ్చే వైశ్య భక్తులు అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సత్రంను వినియోగించుకోగలరని తెలియజేశారు.



# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12:సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛ కు భంగం కలిగించే రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం రోజున జాతీయ సమితి పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో కమన్ చౌరస్తా లో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మంద బలంతో పార్లమెంట్ ఉభయ సభల్లో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి ఆమోదం తెలిపిందని హెద్దేవ చేశారు. సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా సవరణ చట్టాన్ని తెచ్చారని, దీనివల్ల మైనార్టీ సమాజం యొక్క స్వయం ప్రతిపత్తిని దెబ్బతిసే కుట్ర జరుగతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ టిడిపి, జేడియు పార్టీల సహకారంతో ఓటింగ్ ద్వారా చట్టాన్ని ఆమోదం చేసుకోవడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీలను అభివృద్ధి కాకుండా చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని పార్లమెంటుకు తీసుకొచ్చిందన్నారు.నిజాం కాలంలో తెచ్చిన వక్ఫ్ బోర్డు ను ఇప్పుడు బీజేపీ వారి సైద్ధాంతిక ఆలోచనలకు అనుగుణంగా సవరణ చట్టాన్ని తెచ్చి తద్వారా ఇక నుండి ఇతర మతస్తులు సహాయం చేయకుండా



ఈ చట్టంలో ఉందని, హిందువులు కానీ ఇతర మతస్తులు గాని బోర్డుకు ఆర్థికంగా సహాయం చేయాలంటే వారు కూడా మతం మారాలని అలా అయితేనే సహాయాలు చేయాలని ఈ చట్టంలో ఉ ందని తెలిపారు.వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం తీసుకురావడం సరైన పద్ధతి కాదని వక్ఫ్ మైనార్టీల హక్కు అని దీనిపై ప్రభుత్వ నియంత్రణ తగదని అన్నారు. కేంద్ర పునరాలోచన చేసుకొని కోట్లాది మంది మైనార్టీల ఆత్మ గౌరవ సమస్యగా భావించి వెంటనే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం బిల్లును ఉపసంహరించుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, కిన్నెర మల్లక్క నాయకులు సత్యం, కూన రవి,యం ఏ బేబీ, ఆశీనా ఖాన్, సఫిన్ సుల్తానా, సాహిమ్ బేగం, రజియా, కాజామియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు..




## - ధన్యవాదాలు తెలిపిన మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 12.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో నిర్మాణం చేస్తున్న శ్రీ రామాంజనేయ దేవాలయం కొరకు కోటోజు భూశంకరచారి 20,016 రూపాయలు, కనుకం ప్రమీల కుమార్ 5,016 రూపాయలు, లొకిని శ్రీనివాస్ 5,016 రూపాయలు,అర్సం సమ్మక్క 5,016 రూపాయలు, మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి రాంరెడ్డి 50,016 రూపాయలు, ఎడ్ల శేఖర్ రెడ్డి 10,016 రూపాయలు, కోట సుధాకర్ రెడ్డి 10,016 రూపాయల భారీ విరాళాలను అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. శ్రీరామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళాలను అందజేస్తున్న దాతలందరికి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# గావ్ చలో - బస్తీ చలో కలికోటలో నిర్వహించడం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12ఈ రోజు కలికోట గ్రామంలో గావ్ చలో - బస్తీ చలో అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వార లబ్ది పొందిన లబ్దిదారులను కలిసి మాట్లాడడం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను కలిసి వారి అనుభవాలను తెలుసుకొని అలాగే మన పార్టీ కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎదుగుదలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాలపు నరేష్ గారు, గ్రామ శాఖ అధ్యక్షుడు విజ్జతుల అంజయ్య గారు , సీనియర్ నాయకులు బొమ్మ మధు గౌడ్, మల్యాపురం వినయ్ గౌడ్,



మల్యాపురం చందు, బొమ్మ పవన్, ముత్యాల రాములు, బండి రవితేజ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శ...

## - తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్.

హుజురాబాద్ ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్ శనివారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం యువజన కాంగ్రెస్ హుజురాబాద్



నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, నాగారం వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం ఉపసర్పంచి ప్రదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## పెంబట్లలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**- అడుగడుగునా రామ నామమే**
**- అధిక సంఖ్యలో తరలివచ్చిన హనుమాన్ స్వాములు.**

సారంగాపూర్,ఏప్రిల్,12, (తెలంగాణా పత్రిక)సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలధారణ స్వాములు నేడు మాల విరమణచేయనున్నారు. సారంగాపూర్ పెంబట్ల దుబ్బ రాజన్న ఆలయంలో హనుమాన్ దీక్షా సాములు డోలు సన్నాయిలు మేలతాళాలు భాజా భజంత్రులు తో ఆంజనేయ స్వామికి పంచామృతాలు మినపప్పు గారెలు తెల్లజిల్లేడు పూలతో మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పరులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు

## వివాహిత అదృశ్యం



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 ఇప్పపల్లి గ్రామానికి చెందిన యాగాండ్ల దేవేంద్ర ,50 సంవత్సరాలు, అను నామే తేదీ:11-04-2025 రోజున ఉదయం 8:30 గంటల సమయం లో ఇంటి నుండి కోరుట్ల బస్సు ఎక్కి వెళ్లిందని తిరిగి ఇంటికి రాలేదని ఆమె ఆచూకీ గురించి ఎంత వెతికిన దొరకలేదని ఆమె భర్త యాగండ్ల నడిపి భూమయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.

## అంగరంగా వైభావంగా హనుమాన్ జయంతి



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 12హనుమాన్ జన్మ దినోత్సవ సందర్భంగా కోరుట్ల కాల్వ గడ్డ ప్రాంతం లోని శ్రీ రామేశ్వరాలయం లో భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పాలెపు రాజేశ్వర శర్మ వైదిక నిర్వహణలో వీర విజయ హనుమాన్ కి విశేష పూజలు జరపడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పిట్ట పరంధం, ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, కోశాధికారి ఎక్కల దేవి గోపాల్ సలహాదారులు ఎంబెరి అమర్నాథ్, సంకు మనోహర్, గుడిసె శ్రీనివాస్ ఆకాష్ మహిళలు భక్తులు పాల్గొన్నారు

## యునిమోని ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా కోరుట్ల లోని హనుమాన్ దేవస్థానం వద్ద యునిమోని ఫైనాన్స్ కోరుట్ల బ్రాంచి వారి ఆధ్వర్యంలో భక్తులకు చల్లటి నీటి సౌకర్యం కల్పించారు . ఈ కార్యక్రమంలో యునిమోని రీజినల్ మేనేజర్ కలువ రాజ్ కుమార్ మరియు కోరుట్ల బ్రాంచి మేనేజర్ కోడిపెల్లి నరేష్ అతని బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఐదవ తరగతి విద్యార్థులు 20 లోపు అడ్మిషన్ అవ్వండి..

**- టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక( జమ్మికుంట), ఏప్రిల్12.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఉమ్మడి గురుకులాల నాలుగో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించి వాటి ఫలితాల ఇటీవల ఆన్ లైన్ ద్వారా విడుదల చేయడం జరిగింది.అట్టి పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులు ఈనెల 20 వరకు గడువు ఉన్నందున సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ పొందాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) కోరారు.సీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగో తరగతి వరకు చదివిన పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టి సి) ,ఆధార్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తీసుకువెళ్లి అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు. ఆయా గురుకులాలలో సీటు పొందిన విద్యార్థుల విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాని ఎడల సీటును రద్దు చేయబడుతుందని అట్టి సువర్ణ అవకాశాన్ని సద్వివియోగం చేసుకోవాలని తెలియజేశారు.అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విశాలమైన వసతులు, నాణ్యమైన విద్య , మెరుగైన ఉచిత వైద్య, రెండు స్కూలు యూనిఫామ్ లు, ఒక పిఈటి డ్రెస్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ కాస్మటిక్ చార్జెస్ ఇస్తూ ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థిపై సంవత్సరానికి సుమారు ఒక లక్ష యాభై



వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేశారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం...చలివేంద్ర ప్రారంభం

హుజురాబాద్ ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు, నాగవేల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ,దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ.. 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూతను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లందకుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహిస్తున్న చలివేదిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి,



కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 27.వ కొండగట్టు గిరి ప్రదక్షిణ చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మహరం మహారాజ్

కొడిమ్యాల ఏప్రిల్ 12. తెలంగాణ పత్రిక, మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మహరం మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమి గిరి రాసిన చేయుచున్నారు పౌర్ణమి సందర్భంగా తేదీ12-04-2025 శనివారం ఉదయం 6 గంటలకు "కొండగట్టు గిరి ప్రదక్షణ" ప్రారంభం అవుతుంది. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పరులు మహిళలు పిల్లలు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వరసిద్ధి వినాయక సేవా సంస్థ సమితి ప్రకాష్ గంజ్, కరీంనగర్ వారు గిరిప్రదక్షిణ చేసే భక్తులకోసం ఉదయం 9.30 గంటలకు అన్నప్రాసన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది.సమస్త హిందూ బాంధవులు ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని సనాతన ధర్మం కోసం దేశం కోసం హిందూ శక్తిని మన అందరి ఐక్యంతో చాటుదాం.ఇప్పటివరకు 26 పౌర్ణమి గిరి ప్రదక్షిణలు పూర్తి చేయబడి ప్రస్తుతం ఈరోజు 27 వ పౌర్ణమి గిరిప్రదక్షిణ ఘనంగా భక్తులు పూర్తి చేశారు.అర్చకులు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ చేసే దారి పున్నమి పున్నమి కల దానం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో వారు



అందుబాటులో ఉండి దారి సునుపు చేయించారు. ఇప్పుడు ఆ దారిలో గిరి ప్రదక్షిణ భక్తులు కూర్చోవడానికి భక్తులు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు.దానం ఆదిరెడ్డి గిరి ప్రదక్షిణ మొదలైనప్పటినుండి ఇప్పటివరకు ఒక శిలాఫలకం ఏర్పాటు చేసి ఈరోజు చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మరం చేతుల మీదుగా ఉద్ఘటన



చేశారు.వారికి గిరి ప్రదక్షిణ భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఇకముందు కూడా ఈ దారిలో ఇంకా దారి వెంట లైట్లు ఒక పార్కు కూడా చేయాలని వారిని కోరారు.27.వ పౌర్ణమికి హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు యువకులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షిణ విజయవంతం. చేశారు.

# బిజెపి కి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం...

- దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....
- కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.
- ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను కామారెడ్డి లో ఓడ గొట్టింది బిజెపియే.
- బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం..
- బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిండు...
- కాంగ్రెస్ ముక్త్ భారత్ ... కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం పోరాటం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12:భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని . విమర్శించారు . 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు , 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే %శ్రీ%నన్నారు. దేశం మొత్తానికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని , బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం , ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు . నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు . 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో



బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు . ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాజీలేని పోరాటం కొనసాగిస్తూ , దేశంలోని 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి నిధులకై వినతి



రాయికల్ ఏప్రిల్ 12(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో గల శ్రీరామ ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎల్.రమణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోలరాజు, మాజీ ఎంపీటీసీలు బొమ్మకంటి మురళీధర్, అన్నపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, ఆకుల మహేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రియాల గ్రామంలో గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమం



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమంలో ఈరోజు తండ్రియాల గ్రామంలో మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాండ్రియాల గ్రామ నాయకులు దేశ వేణి సునీల్ ,చిలుముల శ్రీనివాస్, రాచకొండ అంజయ్య, దేశవేని గంగ మల్లయ్య ,గోపి, గంగాధర్ ,కొండయ్య, భూమయ్య, వద్దే లక్ష్మణ్ ,ఆసన్న శంకర్ రాజు ఎం మహేందర్ గడ్డం భూమయ్య, పాలపు నరేష్ ,యాటకర్ల నరేందర్, పెండెం మైపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# నెత్తిమీద ఇరుముడితోనీ నీ కొండకి వచ్చే మయ్యా మా సామి అంజన్న

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్12సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామం లోని ఆంజనేయ స్వాములు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల ధారణ స్వాములు నేడు మాల విరమణ కొరకు బయలుదేరారు. రామ భజనలు చేసుకుంటూ పాదయాత్రకై బయలుదేరారు. హనుమాన్ మాలధారులు, భక్తుల అడుగులన్నీ కొండగట్టు వైపే వేస్తున్నారు.వందల సంఖ్యలో భక్తులు ఇటీవల పాదయాత్రగా వెళ్లగా ఈ నెల 12న హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్వామివారి దర్శనం చేసుకోనున్నట్లు వారు తెలిపారు. జై శ్రీరాం.. జై హనుమాన్ అంటూ గుంపులుగా పాదయాత్రగా వెళ్లడం ద్వారా అంజన్న కరుణ తమపై ఉంటుందన్నది భక్తుల నమ్మకం.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుక



రాయికల్ ఏప్రిల్ 12(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా స్వామి వారి వేద పండితుల మునుగోటి భరత్ శర్మ,సాయిసుధీర్ మంత్రోత్సవాలతో స్వామివారికి 54 కలిశాలతో అభిషేకాన్ని చేశారు. విజయోత్సవానికి హనుమాన్ మాల ధార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతమ్మను కనుగొన్న ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి, రావణ సైనికులను హతమారుస్తాడని అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు సగం లంకను దహనం చేయగా హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా, జయంతిగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,ధర్మకర్తలు రాయిళ్ల ప్రభాకర్,ఓజ్జాల రాజిరెడ్డి,నోముల జ్యోతి, సందేల గణేష్,కల్లెడ రాజు,సిర్ప మణిదీప్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతిని ఏడాదిలో రెండు సార్లు ఎందుకు జరుపుకుంటారో తెలుసా..



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 12 హిందూ ధర్మంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దైవం హనుమంతుడు. రాము భక్త హనుమాన్ ఆలయం ఎక్కడ చూసినా కనిపిస్తారు. విజయ ప్రదాత, రక్షణ ఇచ్చే దైవంగా భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. హనుమంతుడిని ఆంజనేయుడు, బజరంగబలి, మారుతి, అంజనిసుతుడు, పవన పుత్రుడు వంటి ఎన్నో పేర్లతో పిలుస్తారు. అయితే హనుమాన్ జయంతి ఉత్సవాలను ఏడాదిలో రెండు సార్లు జరుపుకుంటారు. ఈ విషయం అందరికీ తెలిసిందే.. అయితే పురాణాల ప్రకారం ఇలా రెండు సార్లు జన్మదినోత్సవాలు జరుపుకోవడానికి కారణం ఉంది. అది ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం..శ్రీరాముని పరమ భక్తుడైన హనుమంతుని ఆరాధన ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. హనుమంతుడు కష్టాలను, దుఃఖాలను, బాధలను తొలగిస్తాడు కనుక సంకటమోచనుడు అని పిలుస్తారు. హనుమంతుడు చిరంజీవి కనుక కలియుగంలో ఇప్పటికీ భూమిపై నివసించే ఏకైక దేవుడు హనుమంతుడు అని.. తన భక్తులను కష్టాల నుంచి కాపాడతాడని హిందువుల విశ్వాసం.హనుమంతుడి జయంతి రోజు కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. అయితే హనుమాన్ జయంతిని సంవత్సరానికి ఒకసారి కాదు, రెండుసార్లు జరుపుకుంటారు. అయితే రెండు సార్లు హనుమాన్ జయంతిలను ఎందుకు జరుపుకుంటామో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఈ రోజు హనుమాన్ జయంతిని రెండుసార్లు ఎందుకు జరుపుకుంటారో తెలుసుకుందాం..2025 హనుమాన్ జన్మదినోత్సవం ఎప్పుడు?ఈ సంవత్సరం చైత్ర పౌర్ణమి ఏప్రిల్ 12న వచ్చింది. పంచాంగం ప్రకారం చైత్ర పూర్ణిమ తిథి ఏప్రిల్ 12న తెల్లవారుజామున 3:20 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో, ఏప్రిల్ 13న ఉదయం 5:52 గంటలకు ముగుస్తుంది. కనుక ఏప్రిల్ 12న హనుమంతుడి జన్మదినోత్సవ వేడుకలను జరుపుకుంటారు.హనుమాన్ జయంతిని రెండుసార్లు ఎందుకు జరుపుకుంటారు?హనుమాన్ జయంతిని సంవత్సరానికి రెండుసార్లు జరుపుకుంటారు. ఒకటి చైత్ర పూర్ణిమ (పుట్టినరోజు) , రెండవది కార్తీక కృష్ణ చతుర్దశి (విజయ అభినందన మహోత్సవం). ఎందుకంటే ఒక కథ హనుమంతుడి జన్మకు సంబంధించినది.. మరొకటి అతను స్పృహ కోల్పోయిన తర్వాత తిరిగి జీవించడానికి సంబంధించినది.వాల్మీకి రామాయణం ప్రకారం హనుమంతుడు స్వాతి నక్షత్రంలో కార్తీక మాసంలోని కృష్ణ పక్షం చతుర్దశి రోజున జన్మించాడు. అందువల్ల ఈ రోజును హనుమంతుని అవతార ఉత్సవంగా జరుపుకుంటారు. అదే సమయంలో, చైత్ర మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున హనుమంతుడి విజయ అభినందన మహోత్సవంగా జరుపుకుంటారు.చైత్ర పూర్ణిమ నాడు మనం హనుమాన్ జయంతిని ఎందుకు జరుపుకుంటాము?హనుమంతుడు చైత్ర పూర్ణిమ రోజున రెండవ జన్మ లభించింది. కనుక ఈ రోజును అతని విజయ అభినందన మహోత్సవంగా జరుపుకుంటారు.కార్తీక కృష్ణ చతుర్దశి రోజున హనుమాన్ జయంతిని ఎందుకు జరుపుకుంటారు?హిందూ మత విశ్వాసాల ప్రకారం కార్తీక కృష్ణ చతుర్దశి నాడు, తల్లి సీత



హనుమంతుడికి అమరత్వం అనే వరం ఇచ్చింది. అందుకే ఈ రోజున హనుమాన్ జయంతిని కూడా జరుపుకుంటారు.హనుమాన్ జయంతి మొదటి కథపురాణాల ప్రకారం ఒకసారి హనుమంతుడు చాలా ఆకలితో ఉన్నాడు. అప్పుడు అతనికి సూర్యుడిని ఒక పండుగా కనిపించదు. దీంతో దానిని తినడానికి పరిగెత్తడం ప్రారంభించాడు. దేవేంద్రుడు ఇంద్రుడు హనుమంతుడిని ఆపడానికి ప్రయత్నించి అతనిపై దాడి చేశాడు. అప్పుడు బాల హనుమాన్ స్పృహ కోల్పోయాడు. తన వరంతో జన్మించిన హనుమంతుడిని చూసి పవనుడికి కోపం వచ్చింది. దీంతో అతను గాలిని ఆపాడు. ఇది మొత్తం విశ్వంలో సంక్షోభ పరిస్థితిని సృష్టించింది.అప్పుడు దేవతలు అందరూ కలిసి హనుమంతుడికి రెండవ జన్మ ఇచ్చారు. అది చైత్ర మాసంలోని పౌర్ణమి రోజు, అందుకే ఈ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు.హనుమాన్ జయంతి రెండవ కథమరొక పురాణం ప్రకారం హనుమంతుని భక్తి, అంకితభావాన్ని చూసిన సీతాదేవి అతనికి అమరత్వాన్ని ప్రసాదించింది. హనుమంతుడు ఈ వరం పొందిన రోజు అది కార్తీక మాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి తిథి. అందుకే ఈ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు.

# గంభీరావుపేటలో చలివేంద్రం ప్రారంభం

**- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను గౌరవిస్తూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గంభీరావుపేట మండల యూనిట్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీనివాస రెడ్డి మండల విద్యాధికారి ఎస్ గంగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారుపాక బాలఎల్లయ్య డిటిఎఫ్ జిల్లా,రాష్ట్ర, మండల స్థాయి నాయకులు, సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా సమాజానికి త్రాగునీటి సౌకర్యం కల్పించడం చాలా మంచి ఆలోచన ఉపాధ్యాయులు తమ వృత్తి కర్తవ్యంలో మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతల్లోనూ ముందుండడం అభినందనీయం.డిటిఎఫ్ మండల యూనిట్ మంచి ఉదాహరణగా నిలిచింది." అన్నారు ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలపై స్పందించే ఉపాధ్యాయ సమాజం మనకు అభిమానం. ఈవిధమైన సేవా కార్యక్రమాలు మరింత మందిలో సామాజిక చైతన్యాన్ని పెంచుతాయి అని తెలియజేశారు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీ దొంతుల శ్రీహరి మాట్లాడుతూ గంభీరావుపేట మండల యూనిట్ తీసుకున్న ఈ చలివేంద్రం కార్యక్రమం అన్ని



మండలాలకు ఆదర్శంగా నిలవాలి ఉపాధ్యాయులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం గర్వకారణం." అని పేర్కొన్నారు డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ సుధాకర్ రెడ్డి అభిప్రాయపడుతూ ఉపాధ్యాయ సంఘాల పాత్ర కేవలం విద్యాపరంగా మాత్రమే కాదు, సమాజపరంగా కూడా ఉండాలి. ఈ కార్యక్రమం ఆ దిశగా మంచి అడుగు." అన్నారు మండల విద్యాధికారి ఎస్ గంగారాం మాట్లాడుతూ"సేవా భావన కలిగిన ఉపాధ్యాయులు ఉన్నంత కాలం సమాజానికి అవసరమైన మానవతా విలువలు నిలబడతాయి. గంభీరావుపేట యూనిట్ చేసిన ఈ కార్యం రాష్ట్రానికి గర్వకారణం." అన్నారు.స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాల



ఎల్లయ్య మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతతో ఇటువంటి మంచి కార్యక్రమాలు తీసుకోవడం సమాజానికి అవసరమని చెప్పారు కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ గౌడ్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు షీలా కుమార్. ప్రధాన కార్యదర్శి దోసల మధు, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం విష్ణు ప్రసాద్ . డిటిఎఫ్ కార్యకర్తలు ధైత్య శ్రీనివాస్, శనిగరం ఆనందం, దోసెల శ్రీనివాస్, సంపత్ కుమార్, కుమ్మర వేణి శ్రీనివాస్, పాశం తిరుపతిరెడ్డి, మిట్టపల్లి దేవేంద్రం, ఎండి బద్రుద్దీన్ ఖాన్, ఎం రాజు, భరత్ రెడ్డి, చింతల రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నాచుపల్లి జేఎన్టీయూ సిజేల్స్-25

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న శాతవాహన యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఎస్. సుజాతలి**

**- కన్నుల పండుగలా అలరించిన విద్యార్థుల నృత్యాలు..**

జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నాచుపల్లిలో 2024-25 విద్యా సంవత్సర వార్షికోత్సవ సిజేల్స్ - 25 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూరేపల్లి సుజాత పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ప్రభాకర్ రావు కళాశాల వార్షిక ప్రగతి నివేదికను వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ ఇంజనీర్ల నుండి ఆశించే సృజనాత్మకత ఏమిటంటే సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం కలిగిన జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని అన్నారు. విద్య మనకు జ్ఞానం ఇస్తుంది. విద్యార్థులు మీరు మీ కళాశాలకు




మంచి మంచి విజయాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించి బహుమతిగా తిరిగి ఇవ్వాలని కోరారు. ఈ రోజు క్యాంపస్ లో మీరు ఆనందిస్తే రేపటి రోజున మీరు నష్టపోతారని, మీరు కెరీర్ని నిర్మించుకుంటే మీ లక్ష్యాలతో ముందుకు సాగుతారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథివారిని సత్కరించి తమ అభిమానాన్ని




చాటుకున్నారు. తదంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. ప్రభాకర్ రావు, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో వైభవంగా దివ్య పుష్పయాగం...

రాయికల్ ఏప్రిల్ 12(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలో పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రీ రామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ లలితాంబికకు దివ్య పుష్పయాగాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వేలాది సువాసనగల రంగురంగుల పుష్పాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శ్రీమహాలక్ష్మీ గణపతి, గాయత్రీ అమ్మవారికి, శివలింగంకు, పంచముఖ ఆంజనేయ స్వామికి, దక్షిణామూర్తి, దత్తాత్రేయస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పయాగంలో భాగంగా శ్రీ లలితాంబికాదేవికి వివిధ రకాల పుష్పాలతో కన్నుల పండువగా పుష్ప యాగం నిర్వహించారు. పుష్ప యజ్ఞం అనేది శ్రీ లలితాంబికా దేవికి అంకితం చేయబడిన ఒక గొప్ప పుష్ప సమర్పణ కార్యక్రమమని శ్రీరామకృష్ణ గురూజీ ఉద్బోధించారు. ఈ పవిత్ర ఆచారం దైవతల్లికి పూర్తిగా లొంగిపోవడాన్ని సూచిస్తుందన్నారు. ప్రతి పువ్వు హృదయపూర్వక ప్రార్థన, ప్రగాఢ కృతజ్ఞతను సూచిస్తుందని తెలిపారు. లలితామ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. అనంతరం పుష్పయజ్ఞం కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.



# మహిళా సాధికారతే సర్కార్ లక్ష్యం...

## యునిమోని ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 దండేపల్లి దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి కొండచుట్టు ఆంజనే స్వాములు శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా గిరి ప్రదక్షణ నిర్వహించరు. ముందుగా గూడెం గోదావరి నది తీరంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వాములు అభిషేకం తదితర పూజలు నిర్వహించరు. నది తీరంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం నుంచి గిరి ప్రదక్షణ నిర్వహించరు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థక అర్చకుడు శ్రీ పెరంబుదూరి హరీష్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం కోసం అలాగే పాడిపంటలు బాగుండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని గిరిప్రక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో,అక్కల సతీష్ తిరుపతి, బత్తుల చందు తిరుపతి,కర్ణాల అంజి శ్రీకాంత్, అల్లం తిరుపతి లింగన్న, గండికోట సాగర్, బేర కిషన్ అంజన్న, వెంకటేష్, నరేష్, రాజేశం, కుమార్, ప్రశాంత్,గ్రామస్తులు ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**- మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు**
**- ఈ- ఆటో డ్రైవింగ్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12: మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగానే మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు మేలు చేకూరిందని, ప్రయాణాలకు అయ్యే ఖర్చు ఇప్పుడు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు.ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలు కోసం వారికి పెట్టుబడి సాయమందిస్తామన్నారు. మహిళలు టీవీ సీరియళ్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో ఉపాధి పొందాలన్నారు. ఈ-ఆటోల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇవ్వగా ఇప్పుడు డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు



వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకోవాలి



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని స్వాతంత్ర భారత మొట్ట మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి, భారత రాజ్యాంగ నిర్మాత, అంటరాని తనం, కుల నిర్మూలనకై పోరాడిన డా // బి ఆర్ అంబేడ్కర్ 134వ జయంతి అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగులు, యువకులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో జరుపుకునే ఒక పండగ అని జై భీమ్ సైనిక్ దళ్ దండేపల్లి మండలం అధ్యక్షుడు పర్శ మోహన్ దాస్ పిలుపునిచ్చారు

## ఇందిరా మహిళ శక్తి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**- ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

చందుర్తి మండలం,తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 12.చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ లి ద్వార ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు,తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముందు ముందు వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ కవర్ లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం కిష్టంపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాసిన కవితల పుస్తకం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేను రాసిన పుస్తకం ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.







## ఇంద్రవెల్లి అంబేద్కర్ జయంతి సన్నాహక సమావేశానికి హాజరైన దాసండ్ల ప్రభాకర్





**- మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ కు**
**- అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనమైన సన్మానం**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 12 :-ఇంద్రవెల్లి కేంద్రం లో నిర్వహించిన జయంతి సన్నాహక సమావేశానికి మాల మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా జరిగే ఇంద్రవెల్లి అంబేద్కర్ జయంతి కి నెల 14 నాడు ఘనంగా నిర్వహించతలపెట్టిన డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ జయంతికి, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోహాజరవ్వాలని , ఇంద్రవెల్లి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షులు సొంకాంబ్లె మనోహర్ అలాగే కమిటీ సభ్యులు మాల మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ ని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమం లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు...

**- కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలి**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక)గంగాధర మండలం కురిక్యాలలో స్థానిక సింగిల్ విండో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో గుంట భూమి కూడా ఎండకుండా జనవరి నెలలోనే సాగునీరు అందించామన్నారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి, రైతులను ఆందోళనకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు మార్చి ఏప్రిల్ నెలలోనే సాగునీరు ఇచ్చారని, జనవరి నెలలో తాగునీరు ఇచ్చిన చరిత్ర వారికి లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరగడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిసిఓ రామానుజచార్యులు, సివిల్ సప్లై డిఎం రజినీకాంత్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, తాసిల్దార్ అనుపమ, రాజగోపాల్ రెడ్డి,పురుమల్ల మనోహర్,బుర్గ గంగన్న, సత్తు కనుకయ్య, కరుణాకర్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, దికొండ మధు,ఆకుల ఆంజనేయులు, ముద్దం నగేష్,రెండ్ల శ్రీనివాస్,దోమకొండ మహేష్, అట్లా శేఖర్ రెడ్డి, గునుకొండ బాబు, జవ్వాజి మహేందర్, మేర్జ కొండయ్య, నల్లల రాజేంద్రర్, తదితరులు పాల్గొన్నారు.





## నంబాల గ్రామంలో నూతన శ్రీ రాముల వారి ఆలయం కోసం భూమి పరిశీలన

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 దండేపల్లి దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో నూతన శ్రీ రాముల వారి ఆలయ నిర్మాణం కోసం గ్రామ ప్రజల సమక్షంలో భూమిని పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ డిఈ రాజేశ్వర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాములవారి గుడి నూతనంగా నిర్మించే కట్టడానికి 30 లక్షల రూపాయలు మంజూరు కాగా గ్రామ ప్రజల సహాయ సహకారాలు దేవుడు కోసం ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సురేష్ గోపే రాయమల్లు గోపతి స్వామి గోపతి పుష్పలత లక్కకుల బుచ్చన్న లక్కాకుల లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మొక్కజొన్న పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది





**- అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం**
**- 70 క్వింటాళ్ల వరకు పంట నష్టం**
**- ప్రభుత్వమే ఆదుకోవాలని వాపోతున్న రైతు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 12:-ఇచ్చోడ మండలం లోని దుబార్ పేట్ గ్రామ శివారు ప్రాంతంలో గల తోరే సుభాష్ అనే రైతు పొలంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదసంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు రెండు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా అగ్ని చుట్టూ ముట్టి పూర్తిగా దగ్ధం పంట సుమారు70 క్వింటాళ్ల వరకు పంట నష్టపోయినట్లు బాధితుడు వాపోయారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

## ప్రభుత్వ కొలవులు సాధించిన యువతకు ఘనమైన సన్మానం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 12 :-ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామానికిచెందిన యువకులకు కాన సన్మానం నిర్వహించడం జరిగింది. అగ్ని వీర్ ఆర్మీలో ఎంపికైన గోపుల నాగ చైతన్య తండ్రి వినోద్ కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్ 4 లో పబ్లిక్ హెల్త్ మున్సిపాల్ ఇంజనీర్ గా కొలువు సాధించిన బత్తుల ప్రశాంత్ తండ్రి నారాయణ లకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు చేత ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులకు ఘనంగా సన్మాన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాజా మాజీ బత్తుల గంగారం మాట్లాడుతూ నేటి యువత వీరిని ఆదర్శనీయంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాడానికి కఠోరంగా దీక్ష పూనుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాండ్లి రమణయ్య, కృష్ణంరాజు, నరాల శ్రీనివాస్, వసంత్,తుకారం, గంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.





# గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...

### - బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం

తెలంగాణ పత్రిక రెబ్బెన మార్చి 12: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం అన్నారు. శనివారం రోజున హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక సీతారామాంజనేయ స్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత మొదటిసారిగా మండలం కి రావడంతో మండల అధ్యక్షుడు మరియు నాయకులు ధోని శ్రీశైలంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కొలిపాక కిరణ్, నాయకులు



సంజీవ్, మల్లేష్, సచిన్ జైస్వాల్,వెంకన్న, మహేందర్ గౌడ్ గోలెం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# బ్యాంక్ రాబరీ కి ప్రయత్నించిన ముగ్గురు అరెస్ట్

### - నేరస్తుల పట్ల స్వప్న సింహం అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహజాన్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 12:-ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రామాయి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో దొంగతనానికి యత్నించిన ఘటన గతేడాది డిసెంబర్ లో సంచలనంగా మారింది. గ్యాస్ కట్టర్లతో బ్యాంకుకు కన్నం వేసి దొంగతనం చేసేందుకు దుండగులు ప్రయత్నించగా....బ్యాంకులో అమర్చిన మోషన్ డిటెక్షన్ అలారం సైరన్ రావడంతో అక్కడినుండి పరారయ్యారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలను శనివారం ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ అఖిల్ మహజన్ వివరించారు. ప్రజల మధ్యలోనే ఉంటూ ఎన్నో నేరాలకు పాల్పడుతూనే బ్యాంకు దొంగతనానికి యత్నించిన తొమ్మిది మందిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇందులో ఇప్పటికే ముగ్గురు వివిధ నేరాల కింద జైలులో ఉండగా.. శనివారం మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని వివిధ కాలనీ లకు చెందిన వీరంతా జల్సాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నర్ని పేర్కొన్నారు. ఇదే క్రమంలో రామాయి బ్యాంకులోనూ దొంగతనానికి విఫల యత్నం చేశారన్నారు. ఇందులో ముగ్గురు కచ్ కంటి




శివారులో రూరల్ పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని విచారించగా... బ్యాంకు దొంగతనానికి యత్నించింది తామేనని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. వారి నుండి కన్నం వేయడానికి వినియోగించిన గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, గడ్డపార స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో ఏ వన్ చౌహాన్ రవి, ఏ 2 సన్నీ, ఏ 4 గోవింద్ ఇప్పటికే జైలులో ఉన్నారని, శనివారం సాయి కుమార్, రాజేశ్వర్, అశోక్ లను అరెస్టు చేయగా.. పుష్ప అలియాస్ పవన్, మనికంట, జాదవ్ రాజు పరారీలో ఉన్నట్లు వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాలు లేనందున నిందితులను గుర్తించేందుకు సమయం పట్టిందన్న ఎస్పీ... సాంకేతిక ఆధారాలతో వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 12( తెలంగాణ పత్రిక )హనుమాన్ జయంతి సందర్భంగా లక్ష్మణ చందా మండల కేంద్రంలో వాగు గడ్డ హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలదారుల్లో ఉన్న స్వాములు స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం. భిక్ష చేసి కొండగట్టుకు పయనమయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ గ్రామస్తులు పాల్గొన్నారు.



# చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

మందమర్రి టౌన్ ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక) రేపు ఉదయం 10బీ30 గంటలకు మందమర్రి పట్టణ మార్కెట్ ఏరియాలోని టీబీజీకేఎస్ యూనియన్ ఆఫీస్ లో ఏప్రిల్ 27 వ తేదీన బిఆర్ఎస్ రజతోత్సవ సభ చోలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలదుఈ కార్యక్రమానికి మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,టీ బీ జ కె స్ యూనియన్ నాయకులు ,వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు ,మహిళా నాయరాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి జె రవీందర్- అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణం




# బీఆర్ఎస్ పార్టీలో చేరిన పాలోది గ్రామస్తులు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 12 :-తాంసి మండలంలోని పాలోగి గ్రామ వార్డు మెంబర్ సైకె అశోక్ అనుచరులు ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా జామిడి గ్రామంలో వినోద్ గారి నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భావించి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వల్లనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం కంటే సంక్షోభం ఎక్కువైందని ప్రజలు అభివృద్ధి చెందాలి అని అనాదలవుతున్నారని



అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడుతూ ప్రజలకు అండగా నిలవాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

హనుమాన్ జయంతి సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ శోభయాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆలయా ప్రహారీ గోడ నిర్మాణనికి నిధులు కేటాయిస్తా - ఆడే గజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 12 : బోథ్ పట్నాపూర్ గ్రామంలో హనుమాన్ నూతన విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్బి బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో నూతన హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి అదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు కమిటీ సభ్యులు నూతన ఆలయానికి ప్రహరి గోడ నిర్మించి ఇవ్వాలని ఆడే గజేందర్ ని కోరగా వారు వెంటనే స్పందించి ఖచ్చితంగా ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.బోథ్ నియోజకవర్గంలోని ఆలయాలకి కృషి చేస్తా అని తెలిపారు వారి వెంట బోథ్ వ్యవసాయ శాఖ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి పి ఎ సీఎస్ డైరెక్టర్లు గొర్లరాజుయాదవ్, చాట్ల ఉమేష్ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు కురుమే మహేందర్ షేక్ నాసర్ హైమద్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు.సురేందర్, సాయన్న ,రహీముద్దీన్ ,హసీబ్, ఆబుద్, కేశవ్,దశరథ్, అనిల్ అప్పా ఎండీ సద్దాం,మౌలానా, కార్యకర్తలు నాయకులు గ్రామ పార్టీలు ఉన్నారు.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి

### - బోయవాడ దక్షిణముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12:- జిల్లావ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. 40 డిగ్రీలకు పైనే ఎండ తీవ్రత ఉన్నప్పటికీ భక్తులు పెద్ద ఎత్తున ఆలయాల వద్ద బారులు తీరారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పట్టణాలతో పాటు పల్లెల్లోనూ ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముధోల్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ అన్ని గ్రామాల్లోనూ భక్తజన సందోహం మధ్య ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇటు నిర్మల్ పట్టణంలోని బోయవాడ ప్రాంతంలో ఉన్న దక్షిణం ముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి రావడంతో అత్యంత పవిత్రంగా భావించిన భక్తులు ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు మరోవైపు పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్యంగా నిర్మల్ ఆర్టీసీ డిపో పక్కనే ఉన్న దక్షిణముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు స్వామివారికి నైవేద్యాలు సమర్పించడం వంటి కార్యక్రమాలను



ఆలయ కమిటీ దగ్గరుండి మరి చూసుకోవడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు షామియానాలు ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరుతోపాటు అన్నదాన ప్రసాదాన్ని అందరికీ అందేలా పోలీసుల సహకారంతో గుడిలో పూజారులు బయట ఆలయ సిబ్బంది అన్నదానాన్ని అందించేందుకు వందకు పైగా వ్యక్తులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీపీని కలిసిన ఎంపీ..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 12ఇటీవల నిజామాబాద్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్యను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర సమస్యల గురించి చర్చించారు, ఆయనతోపాటు అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్నారు.



# హనుమాన్ ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు


కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12. కోటగిరి మండలంలోని కొత్తపల్లి,దేవునిగుట్ట తాండ హనుమాన్ మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలు జై శ్రీరామ్ అంటూ మారుమోగాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులను తీర్చుకున్నారు. హనుమాన్ స్వాములు ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసి మాల విరమణ కొరకు కొండగట్టు సారంగాపూర్ హనుమాన్ ఆలయాలకు స్వాములకు బయలుదేరి వెళ్తారని హనుమాన్ గురు స్వాములు తెలిపారు .అనంతరం ఆలయలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కోల సీతారాం నాయక్ మండల



అధ్యక్షుడు వడిత్య తారా సింగ్ కోర్ర రవి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి పెద్ద హనుమాన్ మందిరంలో అన్నదాన కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 కోటగిరి మండల కేంద్రంలో మీది గల్లి పెద్ద హనుమాన్ మందిరంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలోని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... హనుమాన్ జయంతి కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు తెలిపారు. భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు ఆలయ కమిటీ తరఫున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తేల్ల రవికుమార్ చిన్న అరవింద్ కాసుల శ్రీకాంత్ గంగా ప్రసాద్ గౌడ్ డాన్ శీను యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ, వ్యవసాయ భూమి సేకరణ...

యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన 3,361.35 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు పేర్కొంటున్నాయి.భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి

# షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండకు 50 పలకల ఆసుపత్రి మంజూరు



కామారెడ్డి , ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కృషితోనే కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు తీగల తిరుమల్ గౌడ్, సీతారాం మధుసూదన్ , కదిరి గోపాల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఖలీమ్ లు తెలిపారు . దోమకొండ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండ లోని 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఆరోగ్య రాష్ట్ర శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సూచనల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. . షబ్బీర్ అలీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలపై ఎప్పుడూ మాట్లాడేవాడని వివరించారు. గతంలో విద్యుత్తు. మైనార్టీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 2008లో దోమకొండలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ నిర్వహించిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు వివరించారు. అలాగే 2010లో 30 పడకల ఆసుపత్రిని అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దానం నాగేందర్. మంత్రి సుదర్శన్ రెడ్డి నా చేతుల మీదుగా ప్రారంభింప చేశారని వివరించారు. ప్రస్తుతం రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరి షబ్బీర్ అలీ 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రభుత్వ జీవోను తెప్పించాడని కాంగ్రెస్ నాయకులు వివరించారు. షబ్బీర్ అలీ ఎప్పటికీ శాశ్వత పథకాలపై దృష్టి సారిస్తారు అని వివరించారు. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రిగా మార్చడంతో దోమకొండకు అదనంగా 14 పోస్టులు కొత్తగా మంజూరు కానున్నట్లు వివరించారు. 30 పడకల ఆసుపత్రి ఉండగా 14 మంది డాక్టర్లు పనిచేస్తుండగా. 50 పడకల ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుందని జీవోలో పేర్కొన్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. దోమకొండ మండల తో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో ప్రభుత్వ వైద్యం అందగా ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని పలుసార్లు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు తెప్పించారని ఆయన వివరించారు. భవిష్యత్తులో 100 పడకల ఆసుపత్రిగా దిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దోమకొండ, బిక్కనూరు, మాచారెడ్డి, బిబిపేట్, పాల్వంచ మండలాల ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవచ్చని సూచించారు. దోమకొండ పాత తాలూకా పరిధిలోని గ్రామాల ప్రజల తరఫున ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలిపారు.

# తాడ్వాయి మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**- తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం**

కామారెడ్డి ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తల సేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడాలి అన్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని వేసవికాలం కావడం వలన వారికి కావలసిన రక్త నిలువలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వారి ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.

# రాజారెడ్డి ఉద్యానవనం పదవ వార్షికోత్సవం లో ఈటల రాజేందర్ కక్కిరేణి చేతన హరీష్,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక ) హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ లోని కెప్టెన్ రాజారెడ్డి ఉద్యానవనం పదవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి , కెప్టెన్ కల్నల్,రఘుప్రసాద్ విచ్చేశారు వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు ఆటల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు అనంతరం ఉద్యానవనం అభివృద్ధికి తగిన సహా సహకార అందిస్తామని ఎంపీ గారు తెలిపారు ఉద్యానవనాన్ని చాలా చక్కగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యానవనం అధ్యక్షులు రుద్ర శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అన్నెం రాఘవరెడ్డి , జైపాల్ రెడ్డి, పార్క్ కార్యవర్గ సభ్యులు బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం కెప్టెన్ వీరరాఘవ రెడ్డి సోదరి కి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకం అందజేసిన అతిథులు

# అంగరంగ వైభవం తాడ్ బండ్ హనుమాన్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 12 తెలంగాణ పత్రిక :తాడ్ బండ్ హనుమాన్ దేవాలయ లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు,హనుమాన్ చాలీసా పారాయణాలతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఆంజనేయ స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు..ఆలయ ప్రాంగణమంతా జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగుతుంది. ఆలయ పరిసర ప్రాంతాలలో రామలక్ష్మణుల సమేత హనుమంతుడి ప్రత్యేక విశిష్ట అలంకరణ తో పాటు విద్యుత్ దీపాల వెలుగులు తో అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. రకరకాల సెట్టింగులతో కూడిన విద్యుత్ దీపాల కాంతులతో తాడ్ బండ్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం అంగరంగ వైభవం మెరిసిపోతోంది.ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ అధికారి ఆకుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు తో పాటు స్వామివారి దర్శనం కలిగే విధంగా తగు చర్యలు చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, మజ్జిగ ప్యాకెట్ అందజేస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బలమూ ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్



ర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12,పట్టుదలకు,కార్యదీక్షకు మరియు స్వామి భక్తికి మారుపేరు హనుమంతుడు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిఈ రోజు రామ భక్తుడు హనుమాన్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల శ్రీ శ్రీ వీరాంజనేయ దేవాలయం లో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు.హనుమాన్ జయంతి, వానర దేవుడు మరియు శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారని, హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని మరియు చెడుపై విజయం సాధించడంలో సహాయ పడుతుందని అన్ని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రోజులలో ఈ పండుగను జరుపుకుంటారని వారు తెలిపారు.ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్, రమేష్, మధు,గోపనపల్లి తండా గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవ్వగూడలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిపూర్వక అన్నదాన కార్యక్రమం..

**- కుక్కల బాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**
**- హనుమంతుని అనుగ్రహంతో కవ్వగూడలో భక్తిశ్రద్ధల ఉత్సవం**
**- ఆంజనేయ ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**
**- సేవా సంకల్పంతో కవ్వగూడలో అన్నదానం**
**%-% గ్రామస్తులంతా పాల్గొన్న సందర్భం**



కవ్వగూడ, ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక)హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కవ్వగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కుక్కల బాలు ముదిరాజ్, స్వయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు సహా అనేక మంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ స్వచ్ఛమైన అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ, హనుమంతుని కృప అందరికీ లభించాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కుక్కల బాలు ముదిరాజ్ , "భక్తి,సేవా కార్యక్రమాలు సమాజాన్ని ఒకతాటిపై నడిపించేందుకు దోహదపడతాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతాం," అని తెలిపారు.ప్రతి ఒక్కరి సౌజన్యంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తి కాగా, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది.

# పాదయాత్ర ముగింపుతో షాద్‌నగర్‌లో బీజేపీ కార్యకర్తలకు ఘన స్వాగతం...

**- పాదయాత్ర మిత్రులకు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ సాకపోసి సత్కారం**
**- నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడాన్ని పురస్కరించుకొని విజయయాత్ర**
**- తెలంగాణను కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలన్న సంకల్పంతో పాదయాత్ర యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా చైతన్య యాత్ర విజయవంతం**
**- అభివృద్ధే బీజేపీ మార్గం %-% ప్రశాంత్ ముదిరాజ్ స్పష్టం**
**- ప్రజల మద్దతుతో బీజేపీ ఉద్యమయాత్ర విజయవంతం**
**- కార్యకర్తల త్యాగమే పార్టీ బలమని ప్రశాంత్ ముదిరాజ్ ప్రశంస**
**- షాద్‌నగర్ పొలిమేర ఆలయంలో స్వాగతం %-% పాదయాత్రకు ముగింపు ఘనంగా**
**- మహబూబ్‌నగర్ పార్లమెంటుకు మహిళా ఎంపీ గర్వకారణం %-% ప్రజలతో పంచుకున్న ఆనందం**



షాద్‌నగర్, ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక )బీజేపీ షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుండి 12వ తేదీ వరకు నిర్వహించిన చౌడమ్మగుట్ట నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ యాత్ర ప్రధానంగా నరేంద్ర మోదీ గారు మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ప్రజలతో పంచుకునే ఉద్దేశంతో, అలాగే మహబూబ్‌నగర్ నుండి మొట్టమొదటి మహిళా ఎంపీగా ఎన్నికైన సందర్భాన్ని ప్రజలతో ఆనందించేందుకు చేపట్టారు.తెలంగాణను కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి విముక్తి చేయాలని యాదగిరి లక్ష్మీనరసింహ స్వామిని ప్రార్థిస్తూ ప్రారంభమైన ఈ పాదయాత్ర, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్యానికి నాంది పలికింది.పాదయాత్ర ముగింపు సందర్భంగా షాద్‌నగర్‌లోని పొలిమేర వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్న కార్యకర్తలకు బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ స్వయంగా సాక పోసి, ఘనంగా స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"ఈ ఉద్యమ యాత్రలో ప్రతి అడుగు వెనకా, ప్రతి చెమట చుక్క వెనకా మీ త్యాగమే ఉంది. మీ సమర్పణే బీజేపీ బలమైంది. అభివృద్ధే మా మార్గం, ప్రజల సంక్షేమమే లక్ష్యం" అని స్పష్టం చేశారు.యాత్రలో పాల్గొన్న మిత్రులంతా ప్రజల పట్ల తమ నిబద్ధతను చాటారనీ, భవిష్యత్ పోరాటాల్లో వారు కీలక పాత్ర పోషిస్తారనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టుపై గోప్యత ఎందుకు?

1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసా లోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి. ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు, కొత్త స్థిరనివాసుల గురించి సమాచారం, వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతిపాదిత పరిహారం వంటివి ఉండాలి. అప్పుడు ఎంపిపి చట్టబద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు-జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది.